THE ANDHRA PATRIKA MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1

ఆంధ్రపత్రిక

ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
స్త్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నది

Regd. No M, 1118 సంపుటం 38 సంచిక 133 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO. సోమవారం 13-8-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

'భాషారాష్ట్రనిర్మాణానికి త్వరలో సరిహద్దునిర్ణయసంఘమేర్పడాలి'

భారతప్రభుత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సిఫార్సు

దక్షిణాపథంలో ఈవిషయమై ఏకీభావం

ఉప్పదనిప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 12: భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణావశ్యకతపట్ల తనకు గల అభినివేశాన్ని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నేడు పునరుద్ఘాటించింది

"ముఖ్యంగా దక్షిణభారతదేశంలో ఈ విషయమై అన్ని వర్గాలవారు ఏకార్థమతులైవున్నారు అందువల్ల అచ్చట ఈరకమైన రాష్ట్ర నిర్మాణానికి ముందు పూనుకోవాలి" అని కార్యవర్గం తీర్మానించింది

ప్రభుత్వంవారికి గనుక, అట్టిబృహదం దక్షిణభారతంలో మదిరింపని సంతృప్తి కల్గినట్లయితే, ఆశీర్వాదపూర్వకమైన చర్యలను వెంటనే అవలంబించడమే కాక, సరిహద్దు నిర్ణాయకసంఘాన్ని శీఘ్రమైనంత త్వరలో ఒకదాన్ని ఏర్పాటు చేయాలనిగూడా కార్యవర్గం తీర్తానంలో ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేసింది.

ఇవ్వాళ ఉదయం కార్యవర్గం మూడుగంటలపాటు సమావేశం జరిపి. తిరిగి సాయంత్రం సమావేశమవలు జరపడానికి నిశ్చయించుకొంది. రఫీ అహ్మద్ కిద్వాయీ, శ్రీ కైనలు సమక్షిగా కాంగ్రెసు అధ్యక్షుణ్ణి ఉపాలంభిస్తూ జారీచేసిన ప్రకటనను గూర్చి చర్చించడం అవసరమని కార్యవర్గం భావిస్తున్న కారణంగా, దానిమీద నేడు ఇర్పు జరగలేదు.

ప్రధాని నెహ్రూ రాజీనామాను గూర్చిన చర్చలు ఇంకా ఎటూ తేలలేదు. నెహ్రూ ఇవ్వాళ ఉదయం సమావేశానికి హాజరుకాలేదు. ఇవ్వాళ సాయంత్రం సమావేశంలో ఈ విషయం తిరిగి చర్చకు వస్తుందని హైకమాండు సభ్యులు జల్లడిచేశారు.

శనివారం సాయంకాలం సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కాంగ్రెసు కార్యవర్గం ఈసాయంత్రం తిరిగి సమావేశమైనప్పుడు పండిట్ నెహ్రూ, మౌలానా ఆజాద్, శ్రీ సి. రాజగోపాలాచారిగార్లు హాజరుకాలేదు. ప్రభుత్వపని ఏదో ఉన్నందున వీరు ఈ సమావేశానికి రాలేకపోయినారు. ఉదయం సమావేశానికి నెహ్రూ హాజరైన రాజీనామా కారణాలను తెలిపి వెళ్లిపోయినారు. కార్యవర్గం తన రాజీనామా వ్యవహారాన్ని చర్చించేటప్పుడు తాను ఉండటం భావ్యంకాదని పండిట్ నెహ్రూ ఇలా చేశారట.

కార్యవర్గం, కేంద్ర ఎన్నికలసంఘ సభ్యత్వాలకు రాజీనామా దాఖలు చేస్తూ నెహ్రూ పంపిన ఉత్తరం ఆయన నిర్ణయానికి గల కారణాలను వివరించలేదనీ, అందులో కాలుగోలుగాలను పంపట్లున్నవనీ తెలుస్తున్నది.

మొదట అనుకున్న ప్రకారం కార్యవర్గం ఉదయం సమావేశంలో ఎన్నికలకు సంబంధించిన కాంగ్రెసు కార్యక్రమాన్ని చర్చించాల్సి ఉంది. అందుకు బదులు కార్యవర్గం ఇష్టాగోష్ఠిగా నెహ్రూ రాజీనామా వ్యవహారాన్ని చర్చించినట్లు తెలుస్తున్నది.

సాయంకాలం సమావేశంలో కాంగ్రెసు సంఘాల నిర్మాణానికి సంబంధించిన మామూలు వ్యవహారాలను చర్చించి కొన్ని తీర్మానాలను చేసింది.

జాతీయ కాంగ్రెసు సందర్భంలో సమూలైన 90 వేల రూపాయల్లో నగం ఆక్కడ కాంగ్రెసు భవనాన్ని నిర్మించేనిమిత్తం అక్కడి జిల్లాకాంగ్రెసు సంఘానికి ఇవ్వడానికి తీర్మానించింది

కాండిడేటుల పునరావాస కార్యక్రమంలో సహాయపడేందుకు ప్రత్యేక అధికారులను నియోగించమని, బీహార్, ఉత్కళప్రదేశ్ కాంగ్రెసు సంఘాలను ఆదేశించింది.

శ్రీ పాటిల్ సిఫార్సులను అనుసరించి ఎ. బి. సి. డి. కార్యాలయ సిబ్బందికి 5, 7 రూపాయిలు అదనంగా కలుపుతీర్మానంక్రింద ఇవ్వడానికి తీర్మానించింది.

(3-వ పేజీ చూడుడు)

'ఆంధ్రరాష్ట్రనిర్మాణం వెంటనే జరగాలి'

నగరసభలో విజ్ఞప్తి

మదరాసు, ఆగస్టు 12 సర్వోదయ పథకం అమలు జరిగేందుకు భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం అవశ్యకమంగా జరగాలని స్వామి సీతారామగారు నిన్న పాయంత్రం పెరంబూరు కందు వెంకటరమణ హాలులో జరిగిన సభయందు ఉద్ఘాటించారు శ్రీహెచ్. యస్ శర్మగారు యీ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ స్వామి సీతారామగారు ముఖ్యాంశములు చెప్పారు.

భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సిద్ధాంతం అందరూ అంగీకరించినదే కాని భాషారాష్ట్ర విభజన విషయంలో కొన్ని చిక్కులు కష్టాలు ఉండటం సహజమే. ఆ చిక్కులను పరిష్కరించటానికి ప్రయత్నము తప్పక జరగాలి. వివిధ భాషాప్రాంతాల వారు తమ విశేషాలను పరస్పరము అన్యోన్యముగా పరిష్కరించుకోవచ్చును ఒకవేళ వారలకు పరస్పరము ఏకాభిప్రాయం కుదరని పక్షంలో వివాదాంశాలను పంచాయితీకి వదిలి ఆ పంచాయితీ నిర్ణయాన్ని ఒప్పుకొనడం ఉత్తమ మార్గమగును. వివాదగ్రస్తమైన భాషా ప్రాంతాలలోని ప్రజాభిప్రాయంపొంది ఆ ప్రాంతాలవారు యే రాజ్యంలో నుండటానికి యిష్టపడెదరో తేల్చుకోవచ్చునని శ్రీ స్వామి సీతారామగారు అన్నారు.

తాను ముఖ్యమంత్రిని ఆగస్టు 10వ తేదీన కలుసుకొని మాట్లాడిన విషయమును ప్రస్తావిస్తూ ఆంధ్రరాష్ట్రనిర్మాణ కార్యములో కాలవిలంబనము జరిగితే తీవ్రమైన ఫలితాలేర్పడునని చెప్పినట్లు తెలిపారు. ఈసమస్యమీదట అనేకమంది తమ పదవులకు రాజీనామా నివ్వడం జరుగునని కూడా వారితో తాను తెలియజేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగారు యీ విషయంలో ప్రజాభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వానికి తెలిపి, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సత్వరతన్య గైకొనవలసినదని కోరితిమని అన్నారు.

ప్రజలు రాష్ట్రంలో ప్రతిచోట బహిరంగసభలు జరిపి ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగితీరాలని తీర్మానాలను గావించాలని తమ రాష్ట్రప్రాంతపు ప్రభుత్వానికి తెలుపుటకు వార్తాకాలం ఉత్తేజింపులు జరపడం, పదవులనుండి రాజీనామా నివ్వడం మున్నగు కార్యములు కూడా జరపాలని శ్రీ స్వామి సీతారామగారు చెప్పారు

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తక్షణమే అవసరమైన చర్య గైకొనవలెనని కోరుతూ ఒక తీర్మానం ఆమోదింపబడెను

అనంతరం రాత్రి శ్రీ స్వామిజీ తిరువల్లిక్కేణి రామానగరు పందలి ఆదిమాంధ్ర యువజన సంఘం యేర్పాటు చేసినసభలోకూడా ప్రసంగించారు

కొద్దివారాలలో పశ్చిమ జర్మనీకి సైన్యం

తూర్పు జర్మనీ ప్రధాని హెచ్చరిక

బెర్లిన్, ఆగస్టు 11: "మరికొలది వారాలలోనే పశ్చిమ జర్మనీలో ఒక కొత్తసైన్యంనిర్మింపబడుతుంది. తత్ఫలితంగా - మూడవ ప్రపంచ యుద్ధం సంభవించుగలదని తూర్పు జర్మనీ ప్రధానమంత్రి ఆటో గ్రాటెవోల్ నేడిక్కడ హెచ్చరించారు.

"శాంతికాముక దేశాలపై యుద్ధానికి అమెరికా చేస్తున్న సన్నాహాలను నిరోధించవలసిన"దని ఆయన పశ్చిమ రాజ్యాలను అభ్యర్థించారు. బెర్లిన్‌లో జరుగుతున్న యువజనోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు. గ్రాటివోల్ ఇంకా ఇలా అన్నారు:- "మరికొలది వారాలలోనే పశ్చిమ జర్మన్ సైన్యాల నిర్మాణం జరిగినట్లు అమెరికా బ్రిటన్ ఫ్రాన్సులు ప్రకటించ నున్నవని తన కెప్పుడానికి తగిన ఆధారాలు ఉన్నవి. పోట్సిడెమ్ యూనియన్‌తో యుద్ధంలో జర్మన్ సాయుధ బలాలను తమకు కాపాటుగా చేసుకోవాలని అమెరికా కోరుతున్నది. పశ్చిమ జర్మన్ సైన్యం పశ్చిమ యూరపు భద్రతకే కాక తూర్పు యూరపు రాజ్యాల భద్రతకు కూడా భంగకరమైనది."

వీరవాసరం ఖూనీకేసు ముద్దాయిల విడుదల

పోలీసులు మోపిననేరం ఋజువుకాలేదనితీర్పు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 10: నిందితుల ప్రవర్తన నేరస్తుల ప్రవర్తనవలె లేదనీ, పోలీసువారు వివరించిన ప్రకారం నేరం జరిగినట్లు కన్పడడంలేదనీ అభిప్రాయపడుతూ, పశ్చిమ గోదావరి సెషన్సుజడ్జీ ఆర్. రాజగోపాలన్ గారు, ఖూనీనేరం మోపబడిన వీరవాసరంవాస్తవ్యులు 1 తోగిరి గంగయ్య, 2 తోగిరి పేర్లస్వామి, 3 తోగిరిపోతురాజు, 4 తోగిరి మునెయ్య, 5 పెద్దాడ రామచంద్రరావులను నిర్దోషులని నిర్ణయించి విడుదలచేస్తూ తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ వారి కథన ప్రకారం: హత్య గావింపబడిన తోగిరివెంకన్నకు, మొదటి నిందితుడు తండ్రిన్నీ, 2, 3, 4 నిందితులు సోదరులున్నూ దాయాదులున్నారు. 5వ నిందితుడు వారి కుటుంబ మిత్రుడు. తనిపోయిన వెంకన్నకూ, కుటుంబంలో యితరులకూ ఆస్తిపంపకాల విషయంలో చాలకాలం నుండీ వివాదాలుగా ఉండి, 16-10-49 తేదీ రాత్రి కలహం పెరిగి, వెంకన్న, తండ్రిన్నీ, మిగతాసోదరులూ తిట్టడం ప్రారంభించాడు. దానిమీద 5వ నిందితుడు రామచంద్రరావు, వెంకన్న తిరుగుతుంటే ఊరకుంటారేమి అని, మిగిలిన నిందితులను ముదలకించే పరికి వారు వెంకన్నపైబడి కొట్టారు. వెంకన్న మరుసాడుదయం మరణించాడు.

ఆరోజున మొదటి నిందితుడుగ్రామ మునసబుపద్ద ఒక ఫిర్యాదు దాఖలు చేస్తూ తన కుమారుడు వెంకన్నను కొట్టరికాయలు దొంగిలించాడనే నేరంమీద పోలీసువారు అరెస్టుచేసి తీసుకునిపోయినారనీ, అక్కడ పోలీసువారు కొట్టిన దెబ్బలవలన వెంకన్న మరణించాడనీ ఉదహరించాడు.

మొదట స్థానిక పోలీసు అధికార్లూ, తర్వాత సి. ఐ. డి. పోలీసువారూ ఈ నేరం విషయంలో దర్యాప్తుచేసి, పోలీసువారిమీద మోపబడిన నేరం అసత్యమనీ, నిందితులు 1 మొదలు 4 వరకూ కొట్టిన దెబ్బలవలనే వెంకన్న మరణించాడనీ అభిప్రాయపడి, ఆ విధంగా వారిమీద కేసుమోపారు. మొదటి నిందితుడుకూడా, పోలీస్ సబిన్స్పెక్టరు, శ్రీ రాములు, గోపాలకృష్ణమూర్తి అనువార్లపైన ప్రైవేటు ఫార్జీ దాఖలుచేశారు. మేజస్ట్రేటుగారి రెండు ఫిర్యాదులు విచారించి, ప్రయివేటు ఫార్జీ త్రోసివేసి, పోలీసువారి ఫార్జీ ప్రకారం నిందితులను పెషన్సు విచారణకు పంపారు.

జడ్జీగారు తమ తీర్పులో ఈ క్రింది విషయాలుదహరించారు: ఈ విచారణలో తేలినదాన్నిబట్టి పోలీసువారి కథనం నిజం కాజాలదని తోపింపచేసే సందర్భాలు కొన్ని కనిపిస్తున్నాయి

(3-వ పేజీ చూడుడు)

తెలిచెరీ మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు

ప్రజాపార్టీ అభ్యర్థి ఓటమి

తెలిచెరీ, ఆగస్టు 11 తెలిచెరీ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజాపార్టీల మధ్య జరిగిన మొదటి బలాబల ప్రదర్శనంలో కాంగ్రెసు జయం చెందింది కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. రామున్నగారు 00 వోట్ల భేదంతో ప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ పి. జా మోదరంగారిని ఓడించారు. మొత్తం 500 పైగా వోట్లు పోలైనవి.

రేపు కాంగ్రెస్ వర్కర్ల సభలో పండిత నెహ్రూ ఉపన్యాసము

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఆగస్టు 18వ తేదీ సోమవారంనాడు సాయంత్రం 5-45 కు న్యూఢిల్లీ పురమందిరంలో జరుగు కాంగ్రెస్ వర్కర్ల సభలో ప్రధాని పండిత నెహ్రూగారు ఉపన్యసిస్తారు.



12 లక్షల రూ. ల వ్యయంతో నిర్మింపబడిన తిరుపతి శ్రీ వేంకటేశ్వర కళాశాల భవనం.

సింకియాంగ్‌లో రష్యన్ అటంబాంబు ప్రేలుడు?

న్యూయార్కు, ఆగస్టు 11: చైనీస్ సింకియాంగ్ రాష్ట్రంలో మే 27వ తేదీన రష్యనులు రెండవ అటంబాంబు పేల్చారని అమెరికన్ పత్రికా రచయిత రాబర్టు ఎలెన్ 'న్యూయార్కు పోస్టు'లో వ్రాస్తున్నాడు. "అమెరికావారు నిర్మించిన అటంబాంబుకంటే బాంబును సింకియాంగ్ రాష్ట్రంలో పేల్చారని విశ్వసనీయమైన అమెరికన్ వర్గాలద్వారా నాకు తెలిసింది. ఈ రాష్ట్రంపై రష్యన్ల కంట్రోలు సంపూర్ణమైనదైనా, తీవ్రమైనదిగాను వున్నది. ఈ ప్రాంతంలో బ్రహ్మాండమైన భూగర్భ అటంబాంబు కర్మాగారాలను నిర్మించారని వార్తలు వస్తున్నవి' అని రాబర్టు ఎలెన్ వ్రాశాడు.

తిరుపతివేంకటేశ్వర కళాశాల భవనాలకుప్రారంభోత్సవం

విజ్ఞానాభివృద్ధికి దేవస్థానంవారి కృషి: కుమారస్వామిరాజాగారి ప్రశంస

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఆగస్టు 12: శ్రీ వేంకటేశ్వర కళాశాల భవనాలకు ఈ పాయంకాలం, రాష్ట్ర ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారు ప్రారంభోత్సవం జరిపారు. "యావద్భారతంలోనూ, దేవస్థానంవారిచే నిర్వహింపబడు తున్న కళాశాల యిది యొక్కటే. మిగతా అనేక విషయాలలోవలె, ఈ విషయంలోనూడా మనరాష్ట్రం, మిగతా రాష్ట్రాలకు అగ్రగామి అని మనం గర్వించవచ్చు. విజ్ఞాన సంస్కృతులను, పౌరీత్వాన్ని, చక్కని క్రమశిక్షణను పెంపొందించుటలో ఈకళాశాల తరుగని నిధియై విరాజిల్లుగాక" అని కుమారస్వామి రాజాగారు ప్రారంభోత్సవ సందర్భంలో అన్నారు.

దేవస్థానంవారు, దైవసాన్నిధ్యానికి వచ్చినద్రవ్యాన్ని, విజ్ఞానసంస్కృతులవ్యాప్తికి వినియోగించుచున్నందుకు, ముఖ్యమంత్రి వారిని ప్రశంసించారు.

ఈ కళాశాలను 1945 సం॥లో దేవస్థానంవారు నెలకొల్పారు. అనంతరం యిది ఫస్టుగ్రేడు కళాశాల అయింది. ఈ కళాశాల నిమిత్తం ఈ భవనాలను, 12 లక్షల రూ.ల వ్యయంతో దేవస్థానంవారు కట్టించారు. వీటికి ప్రారంభోత్సవం జరిపే నిమిత్తం ముఖ్యమంత్రి పి. యస్. కుమారస్వామి రాజాగారు యీ ఉదయం మద్రాసు నుండి యిచటికి వచ్చారు. జిల్లా కలెక్టరు సి. రామచంద్రన్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు టి. ఆర్ వ్యాసరాయుడు, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలు పి. రామకృష్ణయ్య, కె. రామచంద్రరావు, కె. రామకృష్ణ, కె. రామచంద్రయ్య, కె

భారతదేశానికి విదేశ ఆహార ధాన్యాలు

సెప్టెంబరు 10 వ తేదీతో అంతమగు మాసంలో 6 లక్షల టన్నులు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: 1951 వసంవత్సరం సెప్టెంబరు 10 తో అంతమగు మాసంలో భారతదేశానికి 88 ఆహారనావలు 5,95,437 టన్నుల ఆహార ధాన్యాలు తీసికొని వస్తవని అధికారిత్యా తెలుస్తున్నది.

ఈ ధాన్యాలలో 2,38,100 టన్నులు గోధుమలు, 27,206 టన్నులు పిండి, 1,30,617 టన్నులు బియ్యం, 2,09,504 టన్నులు మైలో.

జూన్ మాసములో భారత దేశానికి ప్రపంచమునందలి వివిధ దేశాల నుండి 4,09,08 టన్నులధాన్యం అందిపుండగా, జూలై మాసంలో 5,48,298 టన్నులు అందినవి. జూలైలో మనకు అందిన ధాన్యాలలో 2,55, 415 టన్నులు గోధుమలు; 47,288 టన్నులు బియ్యం; 2,40,645 టన్నులు మైలో. ఈ ధాన్యాలు అమెరికా, కెనడా, ఆర్జెంటైనా, ఆస్ట్రేలియా, రష్యా, పాకిస్తాను, చైనా, తాయ్‌లాండులనుండి 87 నావలలో వచ్చినవి. ఒక్క అమెరికానుండి 40 ఆహారనావలు వచ్చినవి.

'వీరామృతం'

20 రోజులో నవాయి, 40 రోజులో నవాయి మేహం. 80 రోజులో నవాయి నపుంసకత్వం నివారణకు. రోజు రోజుకు గంట గంటకు గుణం. గ్యారంటీ: 20 రోజులకు కి మందులపెట్టె రు 6-0-0 మాత్రం.
రాజా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి

అమ్మకము

ప్రొజెక్టర్-సూపర్ సింప్లెక్స్ (2) కొండ విస్తం - పోర్ ఫ్లాట్ (డబల్ కార్డు) (3) ఇంజన్-విల్లీ 12 హెచ్ పి డీజెల్ ఆయిల్ (4) డైనమో 6 ఇ. పి. కి K.W. (5) ఆర్క్‌లాంపు-తో బాటెరీలు (సింప్లెక్స్) కాపిన్, టీపైండింగ్ డ్రం, వర్మిచరు, కంప్లీటు వైరింగ్‌తో పనిచేయుటకు సిద్ధముగానున్నవి. వివరములకు, కాపీ నం. 5/1472 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు

కావలెను

మా క్రొత్త డిజైను భాంబెన్ కలమలను అమ్ముటకు రు 800/- నుండి రు 500/-ల వరకు జీతముమీద గాని కమీషనుమీద గాని ఏజంట్లు కావలెను కాంపిల్సుకు వరతులకు వ్రాయండి Lawrence Brothers, 71 Nagdevi Cross Lane, Bombay—3.

Special Concession
GUARANTEE 3 YEARS.

15 Jewels Chrome 32/ Rolled Gold 37/
7 Jewels Chrome 37/ Superior 39/
15 Jewels Chrome 44/ Rolled Gold 49/

5 Jewels Chrome 28/ Rolled Gold 33/-
7 Jewels Chrome 32/ Superior 36/-
15 Jewels Chrome 43/ Rolled Gold 48/-
15J. Waterproof 60/- Rolled gold 70/

5 jewels Chrome 21/ Rolled Gold 24/
15 jewels Chrome 44/ Rolled Gold 54/
Pocket watch RAILWAY TIME KEEPER
PRICE Rs. 11/- SUPERIOR Rs. 16/-
SAFORD PEN 6/- SUPERIOR 9/-
Postage extra. Free on order for two
SOLAR WATCH CO.
POST BOX NO 6780 CALCUTTA 7

అణుశక్తియుగ జీవితం—4

మానవశక్తిసామర్థ్యముల అల్పపరిమితి

బెర్ట్రాండు రస్సెలు

త్రాలావధంలో ఉన్న భౌతికశాస్త్రజ్ఞుడు మొదటి సప్తమాంతర్జాతీయ లబరేటరీ కృతిశాస్త్ర సమావేశములయొక్క అధ్యక్షుడు ప్రభావమునకు తాను బద్ధులమై యుంటున్నామని ప్రాచీన కాలంలోని గొల్లలు నమ్మి విస్మయులై ఉంటూ ఉండేవారు. కాని, నేటి శాస్త్రవిజ్ఞాన యుగమునకు ఆ తత్వము తగదు. కాని, ఆ విస్మయతకు బదులుగా ప్రకృతిని ధిక్కరించేటటువంటి కొన్ని రకాల అహంకారము ప్రబలమైపట్లయితే, అందువల్ల ఘోరవిపత్తులు సంభవిస్తాయి. మానవుడు ఎంత శాస్త్రప్రవీణుడైనప్పటికీ, సర్వశక్తి సంపన్నుడు మాత్రము కాజాలడు. శాస్త్రజ్ఞానమువల్ల మానవుడు సాధింపగల్గిన ఘనకార్యాలకు కొన్ని హద్దు మేరలు ఉన్నాయి. శాస్త్రజ్ఞానం వృద్ధి అయినకొలదీ యీ హద్దులమధ్యఉండే అవకాశపరిమితత్రిమేణా హెచ్చుతూ ఉంటుంది. కాని, యీ పరిమితి అతిక్రమింపడంగాని, హద్దు మేరల నేవి లేకుండా, వాటికి అన్నింటికీ అతీతుడు కావడంగాని, అసంభవం. ఏదో ఒక రోజున సూర్యగోళం అకస్మాత్తుగా బద్దలైపోగలదనియు, ఒక్కక్షణంలో మనమందరమూ భస్మమై భూమిపై గాలియాకలిసి పోతామనియు, కొందరు జ్యోతిశ్శాస్త్రవేత్తలు, మనకు దిగులుగా ఉన్న సమయంలో ధైర్యం కలుగజెయ్యలని కాబోలు అంటూ ఉంటారు. నిజంగా అటువంటి సంభవిస్తే ఆ జ్యోతిష్కులు కూడా అటువంటి ఆపత్తును అపలేరు. ఇటువంటి సమస్యలను గూర్చి మనము చింతించిన ప్రయోజనం లేదు. ఎందుకల్ల మన గ్రహగోళాలు, నక్షత్రాలు దూరంగా ఉన్నవి. మన యంత్రపరిశ్రమలన్నియు, పూర్వార్జితమైన లాగున పృథివిలో నిల్వ ఉండి లభించిన కేలు బొగ్గు వగైరా వస్తువులను దుబారాగా ఖర్చు చేస్తున్నాము. యీ విధంగా అమితి వ్యయం చేసుకుంటున్నందుకు ప్రాయశ్చిత్తం అనుభవించక తప్పదు. ప్రపంచంలో ఉండే సకల పదార్థాలు అయిపోతే, అప్పుడు శాస్త్రజ్ఞులేత్తలే మరొక బాధనోపాయం కనిపెడ్తారు. మనమేమీ భయపడనక్కరలేదు. అని కొందరు ఆత్మధైర్యం చెప్పుకుంటారు. ఏది ఎట్లాగైతేనేం? మనతరం గడచిపోతుందని అంటారు. ఒక అయిర్లాండు జేశస్థుడుయీల్లా అన్నాడుట:—"నా పూర్వులు జాకిచ్చిందేమీ లేదు నేను అనంతరతరం వారికి ఏ మేలుపనిగాని యెందుకు చెయ్యాలి?"

మానవుని ఉత్తరగతి ఏమిటి? అనే విషయమే మన్నప్పుడు బాధిస్తోంది. మానవజాతి ఆశేది ఏకజీవ రాశిగా నేను పరిణమించి మాట్లాడుతున్నాను. ఇప్పుడు మనకు యీ ప్రపంచంలో లభ్యమౌతున్న శక్తుశాస్త్రదేక యింధన ద్రవ్యములు ఖర్చు అయి పోయిన మీదట, యంత్రాలన్ను నడిపించడానికి ఇదా లా వ్యయ ప్రయాసలతో కూడిన యితర పద్ధతులను అనుసరించవలసివస్తుంది. జీవిత సౌఖ్యానుభవం కూడా తగ్గుతుంది. నేటి యంత్రపరిశ్రమల ఆహారములు ఎట్లా ప్రవర్తిస్తున్నారంటే, శస్త్రశస్త్రములపైన ఒక క్రొత్త రాజ్యంలో అడుగుపెట్టిన మానవజాతి సులువులవలె ప్రవర్తిస్తున్నారు. విశేషంగా గ్రహింపడకుండా లభ్యమైన వస్తువంపదను అనుభవిస్తున్నారు. ముడిసరుకులు క్రమేణ అయిపోవడంవల్ల, వస్తూత్పత్తి క్రమేణ తగ్గుతుంది. పరిశ్రమాభివృద్ధి ఇప్పటికంటే ఇంకా హెచ్చుస్థాయిలోనికి పోతుంది. కాని, ముడిసరకులు అందువల్ల తరిగిపోతాయి. కాలాతీతం కాకపూర్వమే మానవులు కట్టుదిట్టంగా యీ ఖర్చును నిగ్రహించాలి. ఇదంతా రాజకీయ వ్యవహారపత్రలకు సంబంధించిన వ్యవహార విషయం.

ఆహారసమస్య

పైపైన్నిక ముడిపదార్థాల కంటె ముఖ్యమైనది ఆహారోత్పత్తికి కావలసిన భూసారం. భూమిలో సారం ఉన్నంతవరకూ దానిని దున్ని సాగుచేసి పంట పండించుకొని, దానిని పిల్చి పిప్పిచేసి, ఆ భూమిని విడిచిపెట్టి మరొక క్రొత్తభూమిని సాగుచేయడం మన పూర్వీకులకు అలవాటైన వ్యవసాయపద్ధతి. పాతభూమి శాశ్వతంగా పీడబడిపోతే భరవా లేదు. కాని శాశ్వతంగా పనికిరాని వంధ్యార్థి అయిపోయి నట్లయితే ప్రమాదమే. ఈ ప్రకారంగా భూములు ఎందుకూ పనికిరాకుండా పాడైపోతూ ఉంటే, క్రొత్తభూములను ఎంతవరకు ఎంతమందికి లభింపజేయగలం? మన కాలంలో ధాన్యం ధర పెరిగిపోతోంది. ఇదంతా ప్రభుత్వముయొక్క వక్రవ్యవహార ఫలితం అని మనలో చాలామంది వాదిస్తారు. ప్రజాధ్యుదయానికి పాటుపడే ప్రభుత్వం క్రిందమనం ఉంటే మనం ప్రభుత్వ ప్రతికూలపక్షంగా తయారవుతాము. ప్రజాహిత ప్రతికూలమైన ప్రభుత్వం క్రిందమనం ఉంటే, అప్పుడు మనం పోషిస్తులమై పాంఘిక మనస్తత్వవాదులమవుతాము.

ఇవన్నీ స్థూలంగా పైపైన అలోచించి చెప్పేమాటలు. అన్ని రాజ్యాల ప్రభుత్వాలున్నూ విధిలేక ప్రకృతి సిద్ధమైన కొన్ని ప్రచండ శక్తులకు కట్టుపడిఉన్నాయి. ఈ ప్రతిబంధకములనుండి తప్పించుకోలేనంటే కొంచెం తెలివి చేటలను మానవుడు ఉపయోగించాలి. కాని, యీ తెలివి చేటలే ఇంతవరకూ కనిపించడంలేదు.

ఈ భూలోకంలో 10 లక్షల సంవత్సరాలనుంచీ మానవజాతి పరిఢవిల్లుతూ ఉంది. సుమారు 200 ఏండ్లనుంచీ శాస్త్రప్రజ్ఞ విస్తరిస్తూ ఉంది. ఇంతవరకూ మనుష్యమాత్రుడు సాధించిన ఘనకార్యాలు చూస్తే ఇంకా ముమ్ముందు సాధింపగల ఘనకార్యాలకు హద్దు నిర్ణయించడానికి వీలులేదు. కాని, శాస్త్రజ్ఞానమనేది నిజానవస్తువు. అది తల కెక్కిన తర్వాత మానవునకు తిరిగి కళ్లు కెత్తిమీదికి రాకపోవచ్చు. స్వర్గానికి నిచ్చెనవేసి పైకి పోవాలని బాబెల్ గోపురం అనేది పూర్వం ఒకప్పుడు మానవులు కొందరు కలిసికట్టిన్నారు. కాని, చివరకు యీ మానవులందరూ కలహించి భిన్నజాతులుగా భిన్నభాషలు మాట్లాడుతూ చిలిపోయినారని ఒక పైబిలు కథ ఉంది. ఆ ప్రకారంగానే అణుశక్తి రహస్యాలను గ్రహించడానికి కృషి చేస్తున్న మనమ్యులే మానవజాతిని నిర్మూలించడానికి సాధనములను సిద్ధపరుస్తారు. అంతే కాదు యీ భూగోళమీదనున్న ప్రాణికోటిహూడా లేకుండా ప్రపంచాన్ని భస్మం చేయడానికి సాధనాలు సమకూరుస్తారు.

అటువంటిది సంభవించినప్పటికీ చింతించిన ప్రయోజనం లేదని కొందరు అనవచ్చు. కాని యిదన్నీ మన అభిమతాలు కాకపోవచ్చు. ఈ విధంగా ఆయా భ్యాక్టరీలను పరిశ్రమలను నడిపించడానికి కావలసిన యంత్రశక్తిని సప్లయి చేసేటటువంటి ఇంధన ద్రవ్యములు అపారంగా ఆహుతి అయిపోతున్నాయి. నేల బొగ్గుకు బదులుగా కిరసనాయిలు, తూడాయిలు యింజన్లకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కిరసనాయిలు గనులలోని నూనెకు గిరాకీ హెచ్చింది. తూర్పు రాజ్యాలకు, పశ్చిమ రాజ్యాలకు యీ నూనె విషయంలో పోటా పోటీలు, స్పర్థలు ఏర్పడి, ఎడిరిపక్షము యొక్క నూనె గనులను మానె ఉత్పత్తి పరిశ్రమను ధ్వంసం చేస్తే గేనాని తాము వృద్ధిలోకి రాజాలమని పేభావం ఏర్పడింది.

ఆధునిక కాల పరిశ్రమాభివృద్ధి అంతా ప్రకృతిని బలాత్కరించి భోగించడం లాగున ఉంది. అనేక శతాబ్దాల పరిణామంవల్ల పరిపక్వమైన మనకిప్పుడు లభిస్తున్న నేలలోని బొగ్గును, నేలలోని నూనెను మన తుదిశక్తిలాభ ప్రయోజనం నిమిత్తం అనుభవం నిమిత్తం తినుల తెట్టుతున్నాం. ఈ యింధన ద్రవ్యాలన్నీ ఖర్చుఅయిన పిమ్మట యంత్ర పరిశ్రమలగతి ఏం కావాలి? నేలబొగ్గు నిలమాత్రం హెచ్చుతుంది. అలభ్యమై వ్యర్థమౌతున్న శక్తికూడా అంతకంతకు ఎక్కువవుతోంది. కాలిపోయిన బొగ్గులలోని నేడి జగత్తులో వ్యాపించి వ్యర్థమైంది. ఆ వేడిని తిరిగి కేంద్రీకరించడం మన తరంకాదు. ఈరీతిగా అగ్ని అనేది వ్యయమై అంతరించి అలభ్యమైతే, ఈ ప్రపంచం చల్లని మంచుగడ్డ అవుతుంది. పగిలి నిచ్చిన గ్రుడ్లను తిరిగి అతికి అండాలుగా చేయగలవాడు అవనిలోలేడు.

మరలించలేని మార్పులు, ప్రక్రియలు

కొన్ని ప్రక్రియలను మరలు పనులకు పడిపించవచ్చు. లండనునుంచి ఎడింబరోకు ప్రయాణం చేసినవాడు తిరిగి ఎడింబరోనుంచి లండనుకు ప్రయాణం చేయవచ్చు. నేల బొగ్గును కాల్చివేయుటవల్ల మీ రైలు బండి నడిచింది. ఆ నేల బొగ్గులో నుండి ఉద్భవించిన ఉష్ణశక్తిని తిరిగి కేంద్రీకరించి నేలబొగ్గును తయారు చేయలేవు. కాలిపోయి నిరుపయోగమైన నేలబొగ్గును తిరిగి సంకల్పంచేయడం సాధ్యంకాదు. మన యంత్రపరిశ్రమలన్నియు, పూర్వార్జితమైన లాగున పృథివిలో నిల్వ ఉండి లభించిన నేలబొగ్గు వగైరా వస్తువులను దుబారాగా ఖర్చు చేస్తున్నాము. యీ విధంగా అమితి వ్యయం చేసుకుంటున్నందుకు ప్రాయశ్చిత్తం అనుభవించక తప్పదు. ప్రపంచంలో ఉండే సకల పదార్థాలు అయిపోతే, అప్పుడు శాస్త్రజ్ఞులేత్తలే మరొక బాధనోపాయం కనిపెడ్తారు. మనమేమీ భయపడనక్కరలేదు. అని కొందరు ఆత్మధైర్యం చెప్పుకుంటారు. ఏది ఎట్లాగైతేనేం? మనతరం గడచిపోతుందని అంటారు. ఒక అయిర్లాండు జేశస్థుడుయీల్లా అన్నాడుట:—"నా పూర్వులు జాకిచ్చిందేమీ లేదు నేను అనంతరతరం వారికి ఏ మేలుపనిగాని యెందుకు చెయ్యాలి?"

మానవుని ఉత్తరగతి ఏమిటి? అనే విషయమే మన్నప్పుడు బాధిస్తోంది. మానవజాతి ఆశేది ఏకజీవ రాశిగా నేను పరిణమించి మాట్లాడుతున్నాను. ఇప్పుడు మనకు యీ ప్రపంచంలో లభ్యమౌతున్న శక్తుశాస్త్రదేక యింధన ద్రవ్యములు ఖర్చు అయి పోయిన మీదట, యంత్రాలన్ను నడిపించడానికి ఇదా లా వ్యయ ప్రయాసలతో కూడిన యితర పద్ధతులను అనుసరించవలసివస్తుంది. జీవిత సౌఖ్యానుభవం కూడా తగ్గుతుంది. నేటి యంత్రపరిశ్రమల ఆహారములు ఎట్లా ప్రవర్తిస్తున్నారంటే, శస్త్రశస్త్రములపైన ఒక క్రొత్త రాజ్యంలో అడుగుపెట్టిన మానవజాతి సులువులవలె ప్రవర్తిస్తున్నారు. విశేషంగా గ్రహింపడకుండా లభ్యమైన వస్తువంపదను అనుభవిస్తున్నారు. ముడిసరుకులు క్రమేణ అయిపోవడంవల్ల, వస్తూత్పత్తి క్రమేణ తగ్గుతుంది. పరిశ్రమాభివృద్ధి ఇప్పటికంటే ఇంకా హెచ్చుస్థాయిలోనికి పోతుంది. కాని, ముడిసరకులు అందువల్ల తరిగిపోతాయి. కాలాతీతం కాకపూర్వమే మానవులు కట్టుదిట్టంగా యీ ఖర్చును నిగ్రహించాలి. ఇదంతా రాజకీయ వ్యవహారపత్రలకు సంబంధించిన వ్యవహార విషయం.

సూయజ్ నౌకాయానం మీద నిర్బంధాలు

అరబ్ లీగ్ వైఖరి

కైరో, ఆగస్టు 10: సూయజ్ కాలువలో నౌకాయానంమీద ఈజిప్టు విధించిన నిషేధాలకు వ్యతిరేకంగా భద్రతామండలి నిర్ణయిస్తే, అప్పుడు అరబ్ రాజ్యాలన్నీ కలిసి ఈజిప్టుమీద తీసుకుని రాబోతే ఒత్తిడిని ప్రతిఘటిస్తవని అరబ్‌లీగ్ కార్యదర్శి అజం పాషా నేడిక్కడ ప్రకటించారు.

భద్రతామండలి నిర్ణయం ప్రతికూలంగా ఉన్నట్లు తెలిస్తే, అరబ్‌లీగ్ వెంటనే అవాంతర సమావేశం జరుపుతుందని ఆయన తెలియజేశారు.

భద్రతామండలి వోటు తీసుకోవలసిన అవసరం లేకుండానే ఈజిప్టుమీద ఇజ్రేల్ చేసిన ఫిర్యాదును పరిష్కరించవచ్చునని భద్రతా మండలిలోని కొందరు సభ్యులు అభిప్రాయ పడుతున్నట్లు న్యూయార్క్ నుంచి తెలుస్తున్నది. ఈ సమస్యమీద నిన్ననే మండలి సమావేశం జరగవలసినది కాని, టర్కీ, బ్రజిల్, ఈక్వడార్, యుగోస్లావియాల ప్రతినిధులు, మరికొందరు ప్రతినిధులు కోరటంవల్ల 16వ తేదీకి వాయిదాపడ్డది.

అయితే బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు మాత్రం ఈజిప్టు తనకు తానే నిర్బంధాలను రద్దుచేయదని గట్టిగా నమ్ముతున్నవి. ఈజిప్టు నిషేధం అన్యాయమనీ, దానిని తక్షణం రద్దుచేయాలనీ అరబ్‌లు ఒక తీర్మానాన్ని తయారు చేసినవి. కాని చివరికిడియల్లో కొన్ని దేశాలు అతీ రాష్ట్ర సంబంధాలు పట్టనంపనే హేతువు మీద కిం దటంవల్ల అసలా తీర్మానం నెగ్గుతుందా, నెగ్గదా అన్న సందేహం అచ్చింది.

ఇండియా, సోవియట్ యూనియన్ కొమింటాంగ్ వైపాలు తీర్మానంమీద తటస్థంగా ఉండటానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది. ఇజ్రేల్ పక్షం ప్రభుత్వాన్ని గురించటమే కొమింటాంగ్ వైపాలాపట్టానికి కారణమట. యుగోస్లావియా, టర్కీలు అరబ్ దేశాలతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకుందామని కోరుతున్నందువల్ల తీర్మానానికి మనఖంగాలేవట. కాబట్టి తీర్మానం నెగ్గటానికి కావలసిన 7 వోట్లు రావటం అసాధ్యంగా కనిపిస్తున్నది. అందువల్ల నే సమావేశం వాయిదా పడ్డట్టు కూడా తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి హారిమన్‌ను కైరో పంపి ఆయనద్వారా ఈసమస్యను పరిష్కరించే విషయమై బ్రిటనుకు ఎటువంటి ప్రతిపాదనలు అందలేదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగి చేడు లండన్‌లో ప్రకటించారు.

ఇజ్రేల్‌తో రాజీపడాలి

పనుక ఈజిప్టు విదేశాంగ మంత్రిగా ఉంటూ ప్రస్తుతం లిబరల్ పార్టీ ఉపాధ్యక్షుడుగా ఉంటున్న ఖవాజా పాషా ఇజ్రేల్‌తో ఈజిప్టు సంధి చేసుకోవాలని సూచించారు. ఈరోజు రెండుపక్షాలు మీద సంధి చేసుకుంటే ఈజిప్టుకు చాల మంచిదని ఆయన అన్నారు.

(1) ఇజ్రేల్ నుంచి పెళ్ళి పోవలసి వచ్చిన ముస్లిములను తిరిగి రానిచ్చి, వారి ఆస్తులను పరిహారాలతో ఇచ్చి, మిగిలిన పౌరులతో సమాన హక్కులు నివ్వాలి (2) ఈజిప్టు పరిహారాలకు ఇజ్రేల్ హామీ ఇవ్వాలి.

ఫ్రాన్సులో క్రొత్త మంత్రివర్గం

పారిస్, ఆగస్టు 11: రెనేప్లెవెన్ నాయకత్వాన ఫ్రాన్సులో ఈనేడు క్రొత్త మంత్రివర్గం ఏర్పడింది.

యుద్ధానంతరం ఫ్రాన్సులో ఇంతవరకు 14 పార్టు మంత్రివర్గాలు మారాయి. ఈనేడు ఏర్పడిన మంత్రివర్గం పదిహేనవది. క్రొత్త మంత్రివర్గంలోహూడా కాబట్టు పూమన్ విదేశాంగమంత్రిగా వున్నారు. ఈమంత్రివర్గంలో గమనించవలసిన మరో విశేషం ఏమిటంటే, దీనికి ఇద్దరు ఉపప్రధానులు వున్నారు. రక్షణ పువరాయుధ ధారణ వ్యవహారాలను సమన్వయపరచి ఏకోన్ముఖంగా నడిపించడానికి ఈ ఉపప్రధానులకు విశేష అధికారాలు ఇవ్వబడ్డాయి.

రక్షణశాఖకు జార్జి బిడాల్టు, ఆర్థిక శాఖకు ఆయుధోత్పత్తికి రెనెమెయర్ ఉపప్రధానులుగా నియమించబడ్డారు. రక్షణశాఖ ఉపప్రధానే అట్లాంటిక్ ఒడంబడిక సమావేశాలకు ఫ్రాన్సుతరఫున హాజరౌతారు.

ఆంధ్రకమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయం

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయం ఒకటి ఏర్పడి ఆగస్టు 7 వ తేదీనుంచి పనిచేస్తున్నదని మూనిజయవాడనిలేఖరి వ్రాస్తున్నాడు.

ఇంకొక గ్రహగోళంమీద యుక్తాయుక్త విచక్షణగల జీవులు కొందరు ఉండవచ్చు. బహుశః 10 లక్షల ఏండ్ల తర్వాత వారు ఏవైనా యంత్రాలు మూలంగా మన భూలోకానికి పట్టిన దుర్గతికి కల కారణాలను గ్రహించి, వారిలో వారు కలహాలు మాని చేసికొని యొక్క వివిధ రాజ్యాల విదేశాంగ మంత్రులను సమావేశపరచి వారిలో వారు సమాధానపడవచ్చును. ఆ విధముగా ఉపక్రమించినప్పటికీ, మనమానవ జీవితగాథ వ్యర్థమైనవి కాజాలదు.

అబ్దుల్లా నాయకత్వం కింద కాశ్మీరీల ఐక్యత

బర్మా విలేఖరుల అభిప్రాయం

శ్రీనగర్, ఆగస్టు 10: షేక్ అబ్దుల్లా నాయకత్వం కింద కాశ్మీర్ ప్రజల్లో సంపూర్ణ జాతీయైక్యత కుదిరినదని నేను భావిస్తున్నాను" అని రెండు రోజులనుంచీ కాశ్మీర్‌లో పర్యటన జరుపుతున్న బర్మా పత్రికా విలేఖరి ఉథెన్ విన్న రాత్రి విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ఈయనతో పాటు మరికొందరు బర్మా విలేఖరులు కూడా పర్యటన జరుపుతున్నారు.

"కాశ్మీర్ ప్రజలు-అందులో అధిక సంఖ్యాకులు ముస్లిములు-ఇండియాతో తమకు గల సంబంధాలతో సంతృప్తి పడినట్లు కాపు తోస్తున్నది. వాపుకనిపించినంతవరకూ భారత సైనికులు తమకంతరులని కాశ్మీరీలచేత భావించబడుతున్నారు."

మరొక విలేఖరి ఉథాంగ్ న్యూంట్ మాట్లాడుతూ కాశ్మీరీలలో ఐక్యత ఉన్నదనీ, భారత సైన్యంతో అత్యంత సన్నిహితంగా ఉన్నారనీ అన్నారు.

ఈ విలేఖరులు నేటి ఉదయం షేక్ అబ్దుల్లాను కలుసుకున్నారు.

ఢిల్లీకి డా॥ గ్రాహం రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కాశ్మీరులో ఐక్యరాజ్యసమితి ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం భారత ప్రభుత్వంతో సంభాషణలు సాగించడానికిగాను తన సలహాదారులతో సహా నేటి మధ్యాహ్నము కరాచీనుండి ఇక్కడికి వచ్చారు. నేను ఇక్కడ చాలారోజులుంటాను అని ఆయన చెప్పారు. ఆయన మెయిడెన్స్ హోటెలులో బసచేశారు. కాశ్మీరు నుండి పాకిస్తాన్ భారతదేశ సేనలను తొలగించి అద్భుత జనభాగ్యనిర్ధారణ సుకరమయ్యేటట్లు చేయడానికి డాక్టర్ గ్రాహం ఒక శాశ్వతిక పథకాన్ని సూచించాడని చెప్పుతున్నారు. ఈ పథకాన్ని గూర్చి ఆయన పాకిస్తాను మంత్రులతో చాలాసార్లు చర్చలు జరిపారు. తన పథకం విషయమై ఆయన భారత ప్రభుత్వప్రతిపాదనం తెలిసికొంటాడని అనుకొంటున్నారు. కాశ్మీరులో ఉభయదేశాల సైన్యాలను తొలగించే పథకాన్ని డా॥ గ్రాహం సెప్టెంబరు ప్రారంభంలో భద్రతాసంఘానికి సమర్పించాలిసివుంది. ఈ కారణంచేత భారతదేశంలో డా॥ గ్రాహం పెరపే రాయబారాలలో అభ్యుదయ సంప్రాప్తమైందని అభిజ్ఞవర్గాలవారు నిశ్చయిస్తున్నారు.

డా॥ గ్రాహం సంప్రతింపులు

కరాచీ, ఆగస్టు 10: కాశ్మీర్ మధ్యవర్తి డా॥ ఫ్రాంక్ గ్రాహం పాకిస్తాన్ అధికారులతో ఈ వేళ మళ్ళీ సంప్రతింపులు జరిపారు. ఈ సంప్రతింపులు జరుగుతున్నది కాశ్మీర్ సంస్థానాన్ని విస్తృతికరణ చెయ్యటం, గురించే అని విషయజ్ఞులు చెబుతున్నారు.

నేటి సమావేశంలో జస్టిస్ మహమ్మదాలీ కాశ్మీర్ శాఖ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అయూబ్ డా॥ గ్రాహం కార్యదర్శి స్మిత్ హాజరైనారు.

డా॥ గ్రాహం కరాచీనుంచి రేపు ప్రొద్దున ఢిల్లీకి బయలుదేరుతారు.

డెటెన్యూల సంఖ్య

భారతప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ఈ ఏడాది జూన్ 30వ తేదీని ఇండియాలో నిర్బంధంలో ఉన్న డెటెన్యూలసంఖ్య 1,889 అని భారత ప్రభుత్వ గెజెట్‌లో జరిగిన ప్రకటన ననుసరించి తెలుస్తున్నది.

వారిలో 1,774 మంది ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం 3(1) (ఎ) సెక్షన్ సబ్‌క్లాజ్ 2 క్రిందను, 59 మంది అదే సెక్షన్‌లోని 3వ సబ్‌క్లాజ్ క్రిందను నిర్బంధంలో ఉండిన్నారు. ఆ సెక్షన్‌లో 1వ సబ్‌క్లాజ్ క్రింద ఒక్క వ్యక్తిమాత్రమే నిర్బంధంలో ఉన్నాడు. ఆ క్లాజ్ విదేశాంగ సంబంధాలకు సంబంధించినది.

రాష్ట్రాలవారీ లెక్క ఇదిః- హైదరాబాదు- 672 మంది డెటెన్యూలు. పశ్చిమ బెంగాల్ 259, మద్రాసు 202, పంజాబ్-122 అస్సాం-118 పూర్వపు బొంబాయి-97

ఈ ఏడాది మార్చి 31వ తేదీని ఇండియాలో నిర్బంధంలో ఉన్న డెటెన్యూల సంఖ్య 2,512 అని దేశాంతర శాఖామంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ప్రకటించారు. రాజస్థాన్, పూర్వపు త్రిపురాలలోని వారిని ఆ లెక్కలో చేర్చలేదు. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం అమలు పరిచిన తరువాత డెటెన్యూల సంఖ్య తగ్గినది.

జమీందారీల రద్దు సవరణచట్టం

మదరాసు, ఆగస్టు 12: జమీందారీల రద్దు సవరణ చట్టమునకు ప్రసిడెంటు అనుమతి ఇచ్చారు.

శ్రీ శ్రీ మంచిరాజు

శ్రీ తారామయ్యగారు

కందుకూరు తాలూకా కొత్తపట్టణం గ్రామంలో పాఠశాలను స్థాపించి 50 సంవత్సరాలుగా బాలురకు విద్యాబోధనచేస్తు ప్రజాభిమానాన్ని చూరగొన్న మంచిరాజు శ్రీతారామయ్యగారు యీనెల 2 వ తేదీరాత్రి మరణించారు.

సోవియట్ యూనియన్ కొమింటర్న్ వైఖరి

తీర్మానం ఓడిపోయే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: సోవియట్ యూనియన్ కొమింటాంగ్ వైపాలు తీర్మానంమీద తటస్థంగా ఉండటానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది. ఇజ్రేల్ పక్షం ప్రభుత్వాన్ని గురించడంవల్ల తీర్మానానికి మనఖంగాలేదట. కాబట్టి తీర్మానం నెగ్గటానికి కావలసిన 7 వోట్లు రావటం అసాధ్యంగా కనిపిస్తున్నది. అందువల్ల నే సమావేశం వాయిదా పడ్డట్టు కూడా తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి హారిమన్‌ను కైరో పంపి ఆయనద్వారా ఈసమస్యను పరిష్కరించే విషయమై బ్రిటనుకు ఎటువంటి ప్రతిపాదనలు అందలేదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగి నేడు లండన్‌లో ప్రకటించారు.

విదేశాలలో పాకిస్తాన్ ఆయుధాలకొనుగోలు

మీర్ లాయక్ అలీ రహస్య కార్యకలాపాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: హైదరాబాదు మాజీ ప్రధాని మీర్ లాయక్ అలీ హైదరాబాదునుండి పాకిస్తానుకు పారిపోయినప్పటి నుండి పాకిస్తాన్ తరఫున ఎన్నో రహస్యకార్యాలు నిర్వహిస్తున్నారు. న్యూయార్కు నగరంలో ఆయన రక్షణకు న్యూయార్కు పోలీసు శాఖాధికారులు ఇద్దరుగురు పోలీసులను నియమించడం వింతగా ఉన్నది. ఇటీవలకూడ విదేశాలనుండి అమెరికా దర్శించడానికి వచ్చే ప్రముఖులకు మాత్రమే కల్పించబడుతుంది. మీర్ లాయక్ అలీవంటి వ్యక్తికి ఇట్టి గౌరవం చూపడం వింతగా ఉన్నది.

హైదరాబాదు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నిజాం కాటాచేత విమానంలో రహస్యంగా ఆయుధాలు దిగుమతి చేయించినది. లాయక్ అలీ, పైజామకు ఉన్న ఆపారధన సంపదను వినియోగించి కెనడా, అమెరికా, బ్రిటన్ దేశాలలో అక్రమంగా ఆయుధాలు, యుద్ధపరికరాలు కొనడానికి ఆయన యేర్పాట్లు చేశారు.

ఇండియా, పాకిస్తాన్‌లకు కామన్వెల్త్ రాజ్యాలు, అమెరికా ఆయుధాలు సరఫరా చేయవచ్చు. కాని, ఆయా దేశాలలోని పరిశ్రమల యజమానులతోను, వ్యాపారస్థులతోను సంబంధాలుఉన్న మీర్ లాయక్ అలీ వంటి వ్యక్తులు పాకిస్తానుకు ఇతోధికంగా ఆయుధాలు, యుద్ధపరికరాలు సరఫరా చేసే ఏర్పాట్లు చేయగలరు. ఈ సందర్భంలో 1948-49 ల

అవసరమైతే ఆత్మరక్షణకు ప్రతిఘటించక తప్పదు'

రక్షణచర్యల విషయంలో పాకిస్థాన్‌ను అనుకరించవలసిన పనిలేదని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: అధ్యక్షుని సందేశంమీద పార్లమెంటులో రెండు రోజులుగా జరుగుతున్న చర్చకు ప్రధానమంత్రి నెహ్రూ ఈవేళ సమాధానం ఇస్తూ, "పాకిస్థాన్‌కు, ఇండియాకు యుద్ధం ముప్పాతిక, మూడు పాళ్ళు రానేరాదు; కాని ఒకవేళ అలాకాక పాకిస్థాన్ సైన్యాలు ఇండియామీద దండయాత్రకు దిగడమే జరిగిందా, అవి మన సరిహద్దులను దాటి ప్రాణాలతో లోపలికి అడుగు పెట్టడం అంటూ వుండదు. ఇండియాలోకూడా కందకాలూ, బ్లాక్ అౌట్లు, ఏ. ఆర్. పి. ఏర్పాట్లు చెయ్యాలనే ఈ మూఢమైన ఆందోళనను ఈ పాకిస్థాన్ అనుకరణ ప్రయత్నాన్ని ప్రజలు విరమించుకోవడం అవసరం," అని హెచ్చరిక చేశారు.

"ప్రజలకు ప్రోత్సాహం యిచ్చి స్థైర్యస్థయిర్యాలను కల్పించ వలసిన అవసరం వుందని నేనూ అంగీకరిస్తాను కాస్తైతే, అందుకు వాళ్ళు ఏమార్గం యుక్తమని తోస్తుందో ఆ మార్గాన్ని నేను అవలంబిస్తాను; అంతేగాని పాకిస్థాన్ ఏమార్గాన్ని అనుసరిస్తున్నదో దాన్నే మన్నూ అనుకరించమనడంలో అర్థంలేదు" అని పండిట్ నెహ్రూ ఉద్ఘాటించారు.

భారత ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు ముఖ్యంగా విదేశాంగ విధానానికి కాపల సభివారు ముద్దతు ఇస్తున్నందుకు తాంతో కృతజ్ఞుణ్ణి అనీ, కొన్ని కొన్ని సందర్భాలలో కొందరు తమ ఈ విధానాలను విమర్శిస్తూ వాటిని మార్చించడానికి ఒత్తిడి తేవడంకూడా ఉన్నప్పటికీ, తాము అవలంబిస్తున్న మార్గమే సరియైనమార్గం అన్న దృఢ విశ్వాసం తమకు ఉన్నదనీ పండిట్ నెహ్రూ నొక్కి చెప్పారు.

"విదేశాలకు సంబంధించిన వ్యవహారాలలో ఇండియా అవసరం అవసరం గా జోక్యం కలిగించుకోదలచలేదు. అంతర్జాతీయ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించాలనే ఉబలాట మేమీ ఇండియాకు లేదు. కాని ఎవరికైనా కూడా సలహా అవసరమై మనకు సంప్రదించిన పక్షంలో మన బుద్ధికి యుక్తమని తోచినదిగా వారికి మనం సలహా ఇవ్వకతప్పదు; మన అభిప్రాయాలను మనం నిర్భీకంగా వెల్లడించక తప్పదు. మనసులోని మాటను విప్పి చెప్పవందువల్ల, కష్టాలు రాకడమే తప్ప లాభం వుండదంటారా, అల్లాగే రానివ్వండి, అనుభవిద్దాం; అంతేగాని కష్టాలకు వెరచి మన క్రియాస్వాతంత్ర్యాన్ని మన విచక్షణను వదులుకోమనడం, అదెలా సాధ్యం?

ఒక్క పాకిస్థాన్ ఇండియాలకే గాదు, ప్రపంచంలోని యెక్కడా యుద్ధం జరగకూడదని ఇండియా అభిమతం ఒక దేశానికీ ఇంకో దేశానికీ మధ్య వుండే వైమనస్యాలను సాధ్యమైనంతవరకు తగ్గించాలనే దృష్టితోనే ఇండియా మెలకట్టు ఎంచి ప్రవర్తిస్తూ వచ్చింది; అందుకు అనుకూలంగా తన విధానాలను రూపొందించుకొంటూ వస్తున్నది. ఇండియా పాకిస్థాన్ వ్యవహారాలకు మిగతా దేశాలయొక్క పరస్పర వ్యవహారాలకంటే విలక్షణమైనవన్నమాట నిజమే. ఇందులో ఒక ప్రత్యేకమైన జటిలత్వం వున్నదనటంలో సందేహం లేదు కాని, ఏది ఎలా వున్నా, మనం ముఖ్యంగా గమనించ తగినది మనం నిదానంగా ఆలోచించి యుద్ధం రాకుండా ఎలా తప్పించగలమో ఆ మార్గాన్ని అనుసరించడమే. ఇరుపక్షాలవారూ యుద్ధం కోరకపోతే యుద్ధం రాకుండా వుండడానికి అవకాశం వుంటుంది. కాబట్టి మనం ఎప్పుడూ ఆ దిశగా ప్రయత్నించాలి. ఇరుపక్షాలవారూ యుద్ధం కోరితే మనం ఏమీ చేయలేం. అప్పుడు మనం ఎప్పుడూ ఆత్మరక్షణకు పాలు మనలక్యం అయితే, వినాశమూ, యుద్ధమూ, పోనీ యుద్ధము నేనూట వద్దంటే అశాంతి వారికి ఆశయాలుగా, న్యాయాలుగా ఉంటూ వచ్చాయి." తర్వాత తూర్పు బెంగాలు కొందరికపుల సరించి ప్రస్తావిస్తూ, ఈ సమస్య తమకు పట్టినంతగా ఏ ఇతర సమస్య తమకు పట్టలేదనీ కాని ఇండియా పాకిస్థాన్‌ల సంబంధాలు కుదటబడడం అనే దానిమీద ఈ సమస్యయొక్క పరిష్కారం ఆధారపడి వుంటుందనీ, నెహ్రూ అన్నారు. "1950 ఏప్రిల్‌లో ఇండియా పాకిస్థాను కుదుర్చు కొన్న ఒడంబడిక కాలపరిమితి ఫలప్రదం అయింది; ఈ కొందరికపక్షపాత ఒడంబడిక వల్ల మూలమట్టుగా పరిష్కారం అయిపోతుందని మొదట్లో కూడా ఎవ్వరూ అనుకోలేదు. దీనివల్ల ఉభయ మతివర్గాలమధ్య వైషమ్యాలు కొంతవరకైనా తగ్గిపోవచ్చు నని మాత్రం ఆశపెట్టుకున్నాం. ఆ ఆశ తాత్కాలికంగా కొంత వెరవేరిందనడానికి సందేహం లేదు. జనాభాను అస్తులను పరటా మేసుకోవాలనీ లేదా, తూర్పు పాకిస్థాన్ నుండి ఎంతమంది జనాభా కొందరికపుల వైపున్న అంతమేరకు భూభాగం పంచి ఇవ్వాలని పాకిస్థాన్‌ను ఒత్తిడి చెయ్యాలనీ కొందరు సభ్యులు సూచించారు. ఏదో సుముహూర్తం మూలకారణీ కి ఈ విషయమై ఒక్క రిజర్వు బోర్డు సంపేస్తే పని పూసుకులపడి పోతుంది. అన్నదొరణిలో ఉన్నాయి వారి మాటలు. అట్లా ఒత్తిడి చెయడంఅంటే యుద్ధానికి దిగడమే అని గ్రహించాలి. మాటలు చెప్పడం తరక్కతే ఎన్నయినా చెప్పవచ్చు, కాని ఫలితాలను అనుభవించిందం దగ్గరవస్తుంది చిక్కు. యుద్ధం వల్ల విజయం లభించినా మన అభిమతం నెరవేరదు; మన తిదనంతరతరాల వారికి కడలేని దుఃఖాన్ని దారిద్ర్యాన్ని సంచితం చెయ్యడంతప్ప దీనివల్ల వేరే ప్రయోజనం లేదు" అని పండిట్ నెహ్రూ హెచ్చరిక చేశారు.

తర్వాత కాశ్మీర్ నుగూర్చి ప్రస్తావిస్తూ, మరి వ్యవహారాలలో మాలాగా మహమ్మద్ షయ్యద్ గారికి ఎట్టి కృతక స్వభావమైన దృక్పథంవుందో అట్టి దృక్పథాన్ని మనంకూడా అలవర్చుకోవడం అవసరమనీ మనరాజ్యం ఇప్పుడు అనిపించుకుంటున్న దానికంటే ఎక్కువగా లౌకిక రాజ్యం అనిపించుకోవడానికి ఎంతో అవకాశం వుందనీ పండిట్ నెహ్రూ హెచ్చరించారు. శత్రువులో ఏ సైన్యమూ పోరాడ వంతగా మతత్వంతో కాశ్మీర్ ప్రజలు పోరాడారు.

భారతీయ సైన్యాలు కాశ్మీర్‌కు వెళ్లడానికి ముందు అక్కడి ఒక క్రమబద్ధమైన ప్రభుత్వంగాని పరియైన పరిపాలనగాని సైన్యంగాని లేవు. శత్రువు రెండవ మనుష్యులో తమకు ఏ కొంచెం అభిమానం వున్నా, ప్రియాతిథికి గృహస్థు పండిపళ్ళెంలో కాసుకవుంచి అందించినట్లు శత్రువుకు తమపంథానాన్ని యావత్తు హస్తగతం చేసివుంచే వారే కాని అల్లా జరగలేదంటే, దాని అర్థం ఏమిటో తేలిగ్గా ఊహించవచ్చు. కాశ్మీర్‌లో జనవాక్య నిర్ధారణ జరిపితే దానికి ఫలితం ఎలావుంటేదీ మౌలానా షాహెబ్ గారు స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని కాశ్మీర్ ప్రజలు బలపరచి తీరతారన్న విషయం ఇప్పటికే ఎంతో స్పష్టమైపోయింది. ఒకరోజరిమీద ఒకరోజు పండితుల్రకు దిగమని హామీ ఇవ్వాలంటూ భారత ప్రభుత్వం సూచించగా, పాకిస్థాన్ అందుకు అంగీకరించలేదు. ఈ యుద్ధనిషేధ ఒడంబడిక మంచి కాశ్మీర్‌ను మినహాయించాలని పాకిస్థాన్ వాదం. అసలు ఈ యిండియా పాకిస్థాన్ వ్యవహారాలు ఇలా విషమించిపోవటానికి కారణాలేమిటో పరిశీలించి అర్థం చేసుకోవాలంటే, క్రిందటి 20 ఏళ్లుగా ముస్లీంలీగు కాంగ్రెసు అవలంబిస్తూ వచ్చిన విధానాలను అకళింపుచేసుకోవటం అవసరం. మనం మొదట్నుంచీ మతిపూర్వకమైన్నాన్ని వాంఛిస్తూ రాగా ఈ పాకిస్థాన్ నిర్మాతలు వివిధమతివర్గాలమధ్య వైషమ్యాలనే వాంఛిస్తూ వచ్చారు. వివిధ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం మన అభిప్రాయం అయితే, నిర్మాణాత్మక కార్యక్రమాలు పాలు మనలక్యం అయితే, వినాశమూ, యుద్ధమూ, పోనీ యుద్ధము నేనూట వద్దంటే అశాంతి వారికి ఆశయాలుగా, న్యాయాలుగా ఉంటూ వచ్చాయి." తర్వాత తూర్పు బెంగాలు కొందరికపుల సరించి ప్రస్తావిస్తూ, ఈ సమస్య తమకు పట్టినంతగా ఏ ఇతర సమస్య తమకు పట్టలేదనీ కాని ఇండియా పాకిస్థాన్‌ల సంబంధాలు కుదటబడడం అనే దానిమీద ఈ సమస్యయొక్క పరిష్కారం ఆధారపడి వుంటుందనీ, నెహ్రూ అన్నారు. "1950 ఏప్రిల్‌లో ఇండియా పాకిస్థాను కుదుర్చుకొన్న ఒడంబడిక కాలపరిమితి ఫలప్రదం అయింది; ఈ కొందరికపక్షపాత ఒడంబడిక వల్ల మూలమట్టుగా పరిష్కారం అయిపోతుందని మొదట్లో కూడా ఎవ్వరూ అనుకోలేదు. దీనివల్ల ఉభయ మతివర్గాలమధ్య వైషమ్యాలు కొంతవరకైనా తగ్గిపోవచ్చు నని మాత్రం ఆశపెట్టుకున్నాం. ఆ ఆశ తాత్కాలికంగా కొంత వెరవేరిందనడానికి సందేహం లేదు. జనాభాను అస్తులను పరటా మేసుకోవాలనీ లేదా, తూర్పు పాకిస్థాన్ నుండి ఎంతమంది జనాభా కొందరికపుల వైపున్న అంతమేరకు భూభాగం పంచి ఇవ్వాలని పాకిస్థాన్‌ను ఒత్తిడి చెయ్యాలనీ కొందరు సభ్యులు సూచించారు. ఏదో సుముహూర్తం మూలకారణీ కి ఈ విషయమై ఒక్క రిజర్వు బోర్డు సంపేస్తే పని పూసుకులపడి పోతుంది. అన్నదొరణిలో ఉన్నాయి వారి మాటలు. అట్లా ఒత్తిడి చెయడంఅంటే యుద్ధానికి దిగడమే అని గ్రహించాలి. మాటలు చెప్పడం తరక్కతే ఎన్నయినా చెప్పవచ్చు, కాని ఫలితాలను అనుభవించిందం దగ్గరవస్తుంది చిక్కు. యుద్ధం వల్ల విజయం లభించినా మన అభిమతం నెరవేరదు; మన తిదనంతరతరాల వారికి కడలేని దుఃఖాన్ని దారిద్ర్యాన్ని సంచితం చెయ్యడంతప్ప దీనివల్ల వేరే ప్రయోజనం లేదు" అని పండిట్ నెహ్రూ హెచ్చరిక చేశారు.

తర్వాత కాశ్మీర్ నుగూర్చి ప్రస్తావిస్తూ, మరి వ్యవహారాలలో మాలాగా మహమ్మద్ షయ్యద్ గారికి ఎట్టి కృతక స్వభావమైన దృక్పథంవుందో అట్టి దృక్పథాన్ని మనంకూడా అలవర్చుకోవడం అవసరమనీ మనరాజ్యం ఇప్పుడు అనిపించుకుంటున్న దానికంటే ఎక్కువగా లౌకిక రాజ్యం అనిపించుకోవడానికి ఎంతో అవకాశం వుందనీ పండిట్ నెహ్రూ హెచ్చరించారు. శత్రువులో ఏ సైన్యమూ పోరాడ వంతగా మతత్వంతో కాశ్మీర్ ప్రజలు పోరాడారు.

భారతీయ సైన్యాలు కాశ్మీర్‌కు వెళ్లడానికి ముందు అక్కడి ఒక క్రమబద్ధమైన ప్రభుత్వంగాని పరియైన పరిపాలనగాని సైన్యంగాని లేవు. శత్రువు రెండవ మనుష్యులో తమకు ఏ కొంచెం అభిమానం వున్నా, ప్రియాతిథికి గృహస్థు పండిపళ్ళెంలో కాసుకవుంచి అందించినట్లు శత్రువుకు తమపంథానాన్ని యావత్తు హస్తగతం చేసివుంచే వారే కాని అల్లా జరగలేదంటే, దాని అర్థం ఏమిటో తేలిగ్గా ఊహించవచ్చు. కాశ్మీర్‌లో జనవాక్య నిర్ధారణ జరిపితే దానికి ఫలితం ఎలావుంటేదీ మౌలానా షాహెబ్ గారు స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని కాశ్మీర్ ప్రజలు బలపరచి తీరతారన్న విషయం ఇప్పటికే ఎంతో స్పష్టమైపోయింది. ఒకరోజరిమీద ఒకరోజు పండితుల్రకు దిగమని హామీ ఇవ్వాలంటూ భారత ప్రభుత్వం సూచించగా, పాకిస్థాన్ అందుకు అంగీకరించలేదు. ఈ యుద్ధనిషేధ ఒడంబడిక మంచి కాశ్మీర్‌ను మినహాయించాలని పాకిస్థాన్ వాదం. అసలు ఈ యిండియా పాకిస్థాన్ వ్యవహారాలు ఇలా విషమించిపోవటానికి కారణాలేమిటో పరిశీలించి అర్థం చేసుకోవాలంటే, క్రిందటి 20 ఏళ్లుగా ముస్లీంలీగు కాంగ్రెసు అవలంబిస్తూ వచ్చిన విధానాలను అకళింపుచేసుకోవటం అవసరం. మనం మొదట్నుంచీ మతిపూర్వకమైన్నాన్ని వాంఛిస్తూ రాగా ఈ పాకిస్థాన్ నిర్మాతలు వివిధమతివర్గాలమధ్య వైషమ్యాలనే వాంఛిస్తూ వచ్చారు. వివిధ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం మన అభిప్రాయం అయితే, నిర్మాణాత్మక కార్యక్రమాలు పాలు మనలక్యం అయితే, వినాశమూ, యుద్ధమూ, పోనీ యుద్ధము నేనూట వద్దంటే అశాంతి వారికి ఆశయాలుగా, న్యాయాలుగా ఉంటూ వచ్చాయి." తర్వాత తూర్పు బెంగాలు కొందరికపుల సరించి ప్రస్తావిస్తూ, ఈ సమస్య తమకు పట్టినంతగా ఏ ఇతర సమస్య తమకు పట్టలేదనీ కాని ఇండియా పాకిస్థాన్‌ల సంబంధాలు కుదటబడడం అనే దానిమీద ఈ సమస్యయొక్క పరిష్కారం ఆధారపడి వుంటుందనీ, నెహ్రూ అన్నారు. "1950 ఏప్రిల్‌లో ఇండియా పాకిస్థాను కుదుర్చుకొన్న ఒడంబడిక కాలపరిమితి ఫలప్రదం అయింది; ఈ కొందరికపక్షపాత ఒడంబడిక వల్ల మూలమట్టుగా పరిష్కారం అయిపోతుందని మొదట్లో కూడా ఎవ్వరూ అనుకోలేదు. దీనివల్ల ఉభయ మతివర్గాలమధ్య వైషమ్యాలు కొంతవరకైనా తగ్గిపోవచ్చు నని మాత్రం ఆశపెట్టుకున్నాం. ఆ ఆశ తాత్కాలికంగా కొంత వెరవేరిందనడానికి సందేహం లేదు. జనాభాను అస్తులను పరటా మేసుకోవాలనీ లేదా, తూర్పు పాకిస్థాన్ నుండి ఎంతమంది జనాభా కొందరికపుల వైపున్న అంతమేరకు భూభాగం పంచి ఇవ్వాలని పాకిస్థాన్‌ను ఒత్తిడి చెయ్యాలనీ కొందరు సభ్యులు సూచించారు. ఏదో సుముహూర్తం మూలకారణీ కి ఈ విషయమై ఒక్క రిజర్వు బోర్డు సంపేస్తే పని పూసుకులపడి పోతుంది. అన్నదొరణిలో ఉన్నాయి వారి మాటలు. అట్లా ఒత్తిడి చెయడంఅంటే యుద్ధానికి దిగడమే అని గ్రహించాలి. మాటలు చెప్పడం తరక్కతే ఎన్నయినా చెప్పవచ్చు, కాని ఫలితాలను అనుభవించిందం దగ్గరవస్తుంది చిక్కు. యుద్ధం వల్ల విజయం లభించినా మన అభిమతం నెరవేరదు; మన తిదనంతరతరాల వారికి కడలేని దుఃఖాన్ని దారిద్ర్యాన్ని సంచితం చెయ్యడంతప్ప దీనివల్ల వేరే ప్రయోజనం లేదు" అని పండిట్ నెహ్రూ హెచ్చరిక చేశారు.

తర్వాత కాశ్మీర్ నుగూర్చి ప్రస్తావిస్తూ, మరి వ్యవహారాలలో మాలాగా మహమ్మద్ షయ్యద్ గారికి ఎట్టి కృతక స్వభావమైన దృక్పథంవుందో అట్టి దృక్పథాన్ని మనంకూడా అలవర్చుకోవడం అవసరమనీ మనరాజ్యం ఇప్పుడు అనిపించుకుంటున్న దానికంటే ఎక్కువగా లౌకిక రాజ్యం అనిపించుకోవడానికి ఎంతో అవకాశం వుందనీ పండిట్ నెహ్రూ హెచ్చరించారు. శత్రువులో ఏ సైన్యమూ పోరాడ వంతగా మతత్వంతో కాశ్మీర్ ప్రజలు పోరాడారు.

భారతీయ సైన్యాలు కాశ్మీర్‌కు వెళ్లడానికి ముందు అక్కడి ఒక క్రమబద్ధమైన ప్రభుత్వంగాని పరియైన పరిపాలనగాని సైన్యంగాని లేవు. శత్రువు రెండవ మనుష్యులో తమకు ఏ కొంచెం అభిమానం వున్నా, ప్రియాతిథికి గృహస్థు పండిపళ్ళెంలో కాసుకవుంచి అందించినట్లు శత్రువుకు తమపంథానాన్ని యావత్తు హస్తగతం చేసివుంచే వారే కాని అల్లా జరగలేదంటే, దాని అర్థం ఏమిటో తేలిగ్గా ఊహించవచ్చు. కాశ్మీర్‌లో జనవాక్య నిర్ధారణ జరిపితే దానికి ఫలితం ఎలావుంటేదీ మౌలానా షాహెబ్ గారు స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని కాశ్మీర్ ప్రజలు బలపరచి తీరతారన్న విషయం ఇప్పటికే ఎంతో స్పష్టమైపోయింది. ఒకరోజరిమీద ఒకరోజు పండితుల్రకు దిగమని హామీ ఇవ్వాలంటూ భారత ప్రభుత్వం సూచించగా, పాకిస్థాన్ అందుకు అంగీకరించలేదు. ఈ యుద్ధనిషేధ ఒడంబడిక మంచి కాశ్మీర్‌ను మినహాయించాలని పాకిస్థాన్ వాదం. అసలు ఈ యిండియా పాకిస్థాన్ వ్యవహారాలు ఇలా విషమించిపోవటానికి కారణాలేమిటో పరిశీలించి అర్థం చేసుకోవాలంటే, క్రిందటి 20 ఏళ్లుగా ముస్లీంలీగు కాంగ్రెసు అవలంబిస్తూ వచ్చిన విధానాలను అకళింపుచేసుకోవటం అవసరం. మనం మొదట్నుంచీ మతిపూర్వకమైన్నాన్ని వాంఛిస్తూ రాగా ఈ పాకిస్థాన్ నిర్మాతలు వివిధమతివర్గాలమధ్య వైషమ్యాలనే వాంఛిస్తూ వచ్చారు. వివిధ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం మన అభిప్రాయం అయితే, నిర్మాణాత్మక కార్యక్రమాలు

తటస్థప్రాంత నిర్మాణానికి కమ్యూనిస్టుల ప్రతిపాదన

కొరియా యుద్ధవిరమణ చర్చలలో ప్రతిష్టంభన

టోకియో, ఆగస్టు 12: శనివారం నాడు జరిగిన సంభాషణలు 100 నిమిషములపాటు జరిగినవి. అనంతరం యుద్ధవిరమణ సమావేశాన్ని రేపు ఉదయం వరకు వాయిదా వేయడమైనది.

తటస్థ ప్రాంతం ఏర్పాటు చేయడంపై అంగీకారం కుదుర్చుకునే ప్రయత్నాలు ఇంతవరకు సఫలం కాలేదని సమితి కేంద్ర కార్యాలయం ప్రకటించినది. అయితే ఇకముందు జరిగే సంభాషణల ఫలితంగా ఉభయ పక్షాలకు అంగీకార యోగ్యమైన పద్ధతిని తటస్థ ప్రాంతం ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నవని కూడా ప్రకటనలో ఉన్నది.

తటస్థ ప్రాంతపు సరిహద్దులు నిర్ణయించే ఒక శాస్త్రీయ పటాన్ని కమ్యూనిస్టులు సమితి ప్రతినిధులకు అందచేశారు.

ఇంతవరకు జరిగిన సంభాషణలలో సమితి ప్రతినిధులు అవలంబించిన వైఖరిని విమర్శిస్తూ కమ్యూనిస్టు ప్రతినిధి వర్గ నాయకుడు జనరల్ నామ్‌ఇల్ విన్న చేసిన ప్రసంగాన్ని పెకింగు రేడియో నేటి ఉదయం ప్రచారం చేసినది.

జనరల్ నామ్ ఇల్ ఇలా చెప్పారు: "సమితి ప్రతినిధుల ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించకుండా వాటిని కమ్యూనిస్టు ప్రతినిధులు ఎప్పుడూ నిరాకరించలేదు." కమ్యూనిస్టుల కోరికకు అనుగుణంగా 38 వ అక్షాంశరేఖను పరిహద్దుగా అంగీకరించటం అసంభవమని ఇక్కడి సమితి సైన్యాధికారులు చెబుతున్నారు.

నిన్నటి సమావేశంలో సమితిప్రతినిధి వర్గ నాయకుడు అడ్మిరల్ జాయ్ ఇలా చెప్పారు:-"యుద్ధ విరమణ సంభాషణలు సఫలం కాకుండా చేయడానికి కమ్యూనిస్టులు తమ యావత్శక్తితో ప్రయత్నిస్తున్నారు. పోరాటం అంతం చేయడానికి మీరు శాంతం గా లేరేమో. మీ ప్రయోజనాలను పాధించుకోడానికి మాత్ర మేవచ్చారు. అందుకుగాను కొరియా ప్రజలను బలిపశువుడానికి కమ్యూనిస్టులు సంసిద్ధం గా ఉన్నారు. అనంతరం ఉభయపక్షాల ప్రతినిధులు కొంతసేపు మౌనం గా ఉన్నారట. సంభాషణలను నేటికి వాయిదా వేయడానికి అంగీకరించిన తరువాత జనరల్ నామ్‌ఇల్ కోపంగా అక్కడినుండి వెళ్ళిపోయారట.

లోయర్ కొరియన్ సుశాధికారులను కాని, ప్రాపెస్టెంట్ సుశాధికారులను కాని కొరియాలో నిర్బంధంలో ఉంచడం, హింసించడము జరుగలేదని తెలియపరుస్తూ జనరల్ నామ్‌ఇల్ సమితి పత్రికా విలేకరులలో ఒకరికి ఒక లేఖ పంపారు.

కరాచీ ధోరణి

(1-వ పేజీ తరువాయి)

ప్రభుత్వం మొదట్లో సూచించిన ఈ మూడు చర్యలనూ తీసుకునే అవకాశం ఉందని విషయజ్ఞులు చెప్తున్నారు.

భారతదేశంపై ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం నిశ్చయించినట్లు కరాచీపత్రిక "డాన్‌విన్‌సన్యూస్" ఈ రోజు ప్రకటించింది.

తూర్పు పాకిస్థాన్‌లో గోతులు తవ్వే కార్యక్రమం చురుగ్గానే సాగుతున్నది. దినాజ్‌పూరు జిల్లాకేంద్రం ఇటీవల ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ ప్రజలు తమ ఇళ్లల్లోని దీపాలు బయటికి కనిపించకుండా చేసుకోవాలనీ, ప్రేంలెస్ తివ్వుకోవాలనీ ఉద్బోధించారు.

పాకిస్థాన్ యుద్ధోన్మాదాన్ని విమర్శించిన ఏడుగురు ముస్లిం యువకులను అరెస్టుచేసి తిరువాలి జామినమీద నిడుదలచేశారు. జల్పైగురి జిల్లాపరిషద్దుల్లో పాకిస్థాన్ సేనల బలం ఇంకా హెచ్చించవలసి వుంటుందా ఉంటుందా దినాజ్ పూర్ జిల్లాలో ఒక సైనిక శిబిరం ఏర్పాటు చేయబడినది. ఆ ప్రాంతానికి అనుమతి పత్రాలు లేకుండా ఎవ్వరూ వెళ్లడానికి లేదు.

విదేశీ విమానాల సప్లయి

పాకిస్థాన్ గుర్తుతో మరొక్కటి ఫైటర్ విమానం 11 వ తేదీమధ్యాహ్నం విశాఖపట్నంలో దిగింది 12 ఉదయం ఇక్కడ్నుంచీ కరాచీ వెళ్లుతుంది. దాన్లు జరపడానికి ఉపయోగపడే జెట్ ఫైటర్ విమానం నిన్నటి 12 వ నిశాస్వాసచ్చిన కరాచీ వెళ్తుందని తెలుస్తున్నది. ఇవన్నీ కరాచీ వైమానికదళానికి సమకూర్చబడుతున్న విమానాలే.

భాషారాష్ట్రాలు: కార్యవర్గ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

తూర్పు పంజాబ్ కాంగ్రెస్ ఎన్నికల తిగాయిదాను విచారించేందుకు పి. ఎస్. హీరే, సీట్‌గోవిందదాస్ గార్లను నియోగిస్తూ మరో తీర్మానం చేసింది.

కీ ద్వా య్ వ్యా ఖ్య

అలహాబాదు, ఆగస్టు 11: పండిట్ నెహ్రూ కాంగ్రెసు కార్యవర్గానికి రాజీనామా ఇచ్చిన సంగతిని గూర్చి తెలుపగా, అందులో తమకు ఆశ్చర్యాన్ని కల్గించేది ఏమీలేదని రఫీఅహమ్మద్ కిద్వాయి నేడు పత్రికా విలేఖరులతో అన్నారు.

లిలాస్‌పూర్‌లో జరుగనున్న కృషిక్ ప్రజా సమ్మేళన్ పార్టీ సమావేశానికి పోకూ కిద్వాయి నేడిక్కడ అగారు. ఇప్పుడు కాంగ్రెసులో ఏర్పడిన పరిస్థితిని గూర్చి మాట్లాడుతూ, ఆచార్య కృపాలానీ అధ్యక్షుడుగా నుండి, రాజీనామా ఇచ్చిన నాటిపరిస్థితికి, ఇప్పుడు ఏర్పడిన పరిస్థితికి, ఏమీ భేదం లేదని కిద్వాయి అన్నారు. అందువల్ల ఇప్పుడుగూడా అట్లా జరిగినా అసహజం ఏమీలేదు. ఇది ఒక పంథా కాంగ్రెసు కార్యవర్గానికి, మరొకపంథా ప్రభుత్వానికి మధ్య వుండవలసిన సమన్వయానికి సంబంధించింది. కార్యవర్గం ప్రభుత్వంతో సహకరించడం లేదు అనుటకు అన్నారు.

మిగతా అన్ని విషయాలలో వలె, ఈ విషయంలో గూడా మనం యితర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉన్నామని చెప్పకోవచ్చు.

దైవభక్తికి, తత్వజిజ్ఞాసకు నిలయమైనచోట, లౌకిక విద్యా విజ్ఞానాల వ్యాప్తికి అధునికమైన యీ అవకాశం ఒసగూడుటతో, తిరుపతి ప్రాముఖ్యత యినుమడించింది. దేవస్థానం వారు, తమకు లభించే ఆదాయాన్ని యీ విధంగా ప్రజలలో అధ్యాత్మిక, లౌకిక విజ్ఞానాల ప్రచారానికి వినియోగిస్తుండడం ఎంతైనా ప్రశంసనీయము. ఈ దేవస్థానం నిర్వాహకులకు దైవంయెడ భక్తియేగాక, దైవభక్తులయెడ శ్రద్ధా పక్షపాతంకూడ వుండుట సంతోష దాయకమైన విషయం. దైవసేవకన్న దైవభక్తులసేవ గొప్పదన్న ఆదర్శం యిందుకు కారణమై ఉండవచ్చు. దేవస్థానం నూతన సూత్రాన్ని, ప్రాచీన సంస్కృతీ విజ్ఞానాభివృద్ధికి అనేక విద్యా సంస్థల నెలకొల్పడం, అనేక యాత్రికులకు, అనేక పథకాలు కల్పించడం, పేద సేవాపక్షికి ప్రత్యక్ష నిదర్శనాలు

(ప్రాచ్య సంస్కృతి కళాశాల, వేదశాస్త్రము, ప్రబంధ పాఠశాల ప్రాచ్య విద్యా పరిశోధక సంస్థ యీ మొదలగు వన్నీ లౌకికఆధ్యాత్మిక విజ్ఞానాభివృద్ధికి దేవస్థానం వారి కృషికి చిహ్నాలు లౌకిక విద్యాప్రచారానికి యీలాంటి సంస్థలను స్థాపించడంలో, వారి ప్రజాసేవ, ఆధునిక స్థాయినందుకొన్నది ఉన్నత విద్యకు అవకాశాలు కల్పించడంలో, యీ దేవస్థానం మార్గదర్శకం గా ఉన్నది. పాత్రవానికి దైవభక్తికి నిలయమైనచోట విజ్ఞానానికి గూడా నిలయమై వుండడం సమంచితం." ఈ కళాశాలను స్టుడెంట్సు కళాశాలగా మార్చుటకు దేవస్థానం వారు చేసిన నిరంతరకృషిని, ప్రశంసిస్తూ కొన్ని యేండ్లలోగాని సాధ్యం గాని అభివృద్ధిని, అరేండ్లలో నే సాధించగలిగారని, ముఖ్యమంత్రి అన్నారు.

ఇంటర్మీడియేట్‌లో ప్రవేశపెట్టిన అనేక కోర్సులే గాక, బి. ఎ, బి.ఎస్. సి, తరగతులను పెట్టడం గణితము, రసాయనికాలు, వాణిజ్యము మొదలు గాగల శాస్త్రవిషయాల బోధనకు అవకాశం కల్పించడం గమనార్హములు అనిగాక, కళాశాలకు, యింతటి మహోధనాన్ని నిర్మించడం, భావి అభివృద్ధికుపయోగమైన 100 మంది విద్యార్థులతో అరంభమైన యీ కళాశాలలో, యీ సంవత్సరం 650 మంది విద్యార్థులున్నారంటే ఎంతగా అభివృద్ధి అయిందీ తెలుసుకోవచ్చు. ఇది యింకా అభివృద్ధి పొందగలదని ఆశిస్తున్నాను. అయితే విద్యార్థులు విద్య యెడ శ్రద్ధాపక్షపాతులగుటకు, కళాశాల తమ సంగతిని అవకాశాలను కళాశాల అధికారులు చక్కగా వినియోగించుకొని, తమ భాగ్యాతిలను సక్రమంగా నెరవేర్చ గలుగుటకు, యీ భవనాలు ఒక విధంగా ఉద్దీపనాత్మకం కాగలవని విశ్వ విద్యాలయం వారి ఆశ. దైవభక్తి ప్రేరేపకమైన వరిసరాలు, విశుద్ధ వాతావరణము గల యీ చోట ఏర్పాటుచేయబడిన యీ కళాశాల, విజ్ఞాన సంస్కృతులకు నిలయం కాగలదని, ఆశిస్తున్నాను." అని లక్ష్మణస్వామి మొదలియార్ గారు తమ సందేశంలో తెలిపారు. తరువాతి ముఖ్యమంత్రి పి. యస్. కుమారస్వామిరాజాగారు, భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతూ యిలా ఉపన్యసించారు.

"యావద్భారతంలోనూ, గొప్ప దైవ దేవస్థానం అధ్వర్యాన, యేర్పాటవడం, యీ కళాశాల అద్వితమని చెప్పాలి. బహుశః దేశమంతటా గూడా, ఒక దేవస్థానం వారిచే నిర్వహింపబడుతున్న కళాశాల యిది ఒక్కటే అయిఉండవచ్చు. ఈ విధముగా ఒక హిందూమత సంస్థచే నిర్వహింపబడుతున్న కళాశాల, మన రాష్ట్రంలో ప్రథమంగా యేర్పాటవటం గూడా మనకు గర్వకారణమే. ఈ విషయాలలో పరే, ఈ విషయంలో గూడా మనం యితర రాష్ట్రాలకుమార్గదర్శకంగాఉన్నామని చెప్పకోవచ్చు.

దైవభక్తికి, తత్వజిజ్ఞాసకు నిలయమైనచోట, లౌకిక విద్యా విజ్ఞానాల వ్యాప్తికి అధునికమైన యీ అవకాశం ఒసగూడుటతో, తిరుపతి ప్రాముఖ్యత యినుమడించింది. దేవస్థానం వారు, తమకు లభించే ఆదాయాన్ని యీ విధంగా ప్రజలలో అధ్యాత్మిక, లౌకిక విజ్ఞానాల ప్రచారానికి వినియోగిస్తుండడం ఎంతైనా ప్రశంసనీయము. ఈ దేవస్థానం నిర్వాహకులకు దైవంయెడ భక్తియేగాక, దైవభక్తులయెడ శ్రద్ధా పక్షపాతంకూడ వుండుట సంతోష దాయకమైన విషయం. దైవసేవకన్న దైవభక్తులసేవ గొప్పదన్న ఆదర్శం యిందుకు కారణమై ఉండవచ్చు. దేవస్థానం నూతన సూత్రాన్ని, ప్రాచీన సంస్కృతీ విజ్ఞానాభివృద్ధికి అనేక విద్యా సంస్థల నెలకొల్పడం, అనేక యాత్రికులకు, అనేక పథకాలు కల్పించడం, పేద సేవాపక్షికి ప్రత్యక్ష నిదర్శనాలు

(ప్రాచ

పశ్చిమ జర్మనీ బొగ్గు ఎగుమతి కోటా

జర్మన్ ప్రతినిధివర్గ నాయకుడు బ్లూషన్ రాజీనామా

డస్సెల్‌డార్ఫ్, ఆగస్టు 11: ఈ ఏడాది ఆఖరి మూడు మాసాలలో పశ్చిమ జర్మనీ 62 లక్షల టన్నుల బొగ్గు ఎగుమతి చేయాలని అంతర్జాతీయ రూర్ అధికార సంస్థ ఈ రోజున నిర్ణయించినది. ఈ ఎగుమతి కోటాను తగ్గించాలని జర్మనులు కోరారు. వారి కోరికలను అంతర్జాతీయ అధికార సంస్థ నిరాకరించినది.

రూర్ పారిశ్రామిక ప్రాంతంలోని బొగ్గు, ఉక్కు కేటాయించే అధికార సంస్థకు పశ్చిమ జర్మనీ ప్రతినిధి వర్గ నాయకుడు, పశ్చిమ జర్మనీ ఉపాధ్యక్షుడు అయిన బ్లూషన్ నిన్న తన రాజీనామా సమర్పించారు. బొగ్గు ఎగుమతి కోటా తగ్గించాలన్న ప్రతిపాదనకు అధికార సంస్థ గురువారం బాడు నిరాకరించినప్పుడే రాజీనామా ఇవ్వగలనని ఆయన ప్రకటించారు. ఇంతకు ముందు ఎగుమతి చేయడంవల్ల అంతకు మూడు జాలున రెట్లు ఎక్కువ ధరలకు పశ్చిమ జర్మనీ విదేశాల నుండి బొగ్గు దిగుమతి చేసుకోవలసి వచ్చినదని ఆయన చెప్పారు.

రేడియో

ఆగస్టు 14 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7–15 మద్రాసు (బి) వరకు 7–30 మద్రాసు (ఎ) వరకు 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12–30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు హిందీ పాఠము మరల పరీక్షలకు కోకిల ప్రసంగం పి. పరవస్తు 1 మద్రాసు (బి) వరకు 1–30 ఆంగ్లమున వార్తలు 1–40 హిందీలో వార్తలు 1–50 తెలుగున వార్తలు 2 మద్రాసు (బి) వరకు 2–15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు మానవ రీతులు గద్యము ప్రసంగం జి. నారాయణస్వామి రెడ్డి అందగానము టి. టి. వి. హైస్కూలు విద్యార్థులు 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నగరములు గారడు వేంగి వ్యవస్థితిమ్మ మంత్రాలు దక్షిణ పాంథీమనము ప్రసంగం.

సా॥ 5–30 తూమర్తి వరలక్ష్మి 6 ఆంగ్లమున వార్తలు 6–10 ప్రాథమిక ప్రకటనలు వాతావరణము 6–20 గీతమంజరి (బి) 6–30 గ్రామస్థుల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి శాస్త్రీయము విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వార్తలు 7–15 గ్రామస్థుల కార్యక్రమం గోష్ఠిగానము 7–30 సంగీత కచేరి 7–45 విశ్రాంతి (బి) తీపికము, అందాలు, బాలు అక్షరాలు కొడాగంటి గంగరాజు వయొలిన్ 8–20 యామర్తి వరలక్ష్మి 8–40 కొడాగంటి గంగరాజు వయొలిన్ 9 ఆంగ్లమున వార్తలు 9–15 ఆంగ్లమున ప్రసంగం 9–30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 హ్యాగశకము 7–30 ఎస్. రామచంద్రన్ 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12–30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు హిందీ పాఠము మరల పరీక్షలకు కోకిల ప్రసంగం పి. పరవస్తు 1 మద్రాసు (బి) వరకు 1–30 ఆంగ్లమున వార్తలు 1–40 హిందీలో వార్తలు 1–50 తెలుగున వార్తలు 2 మద్రాసు (బి) వరకు 2–15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు మానవ రీతులు గద్యము ప్రసంగం జి. నారాయణస్వామి రెడ్డి అందగానము టి. టి. వి. హైస్కూలు విద్యార్థులు 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నగరములు గారడు వేంగి వ్యవస్థితిమ్మ మంత్రాలు దక్షిణ పాంథీమనము ప్రసంగం.

సా॥ 5–30 తూమర్తి వరలక్ష్మి 6 ఆంగ్లమున వార్తలు 6–10 ప్రాథమిక ప్రకటనలు వాతావరణము 6–20 గీతమంజరి (బి) 6–30 గ్రామస్థుల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి శాస్త్రీయము విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వార్తలు 7–15 గ్రామస్థుల కార్యక్రమం గోష్ఠిగానము 7–30 సంగీత కచేరి 7–45 విశ్రాంతి (బి) తీపికము, అందాలు, బాలు అక్షరాలు కొడాగంటి గంగరాజు వయొలిన్ 8–20 యామర్తి వరలక్ష్మి 8–40 కొడాగంటి గంగరాజు వయొలిన్ 9 ఆంగ్లమున వార్తలు 9–15 ఆంగ్లమున ప్రసంగం 9–30 ముగింపు.

గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్ష పదవికి ఎన్నిక

నల్లపాటి వెంకటేశ్వర్లుగారు గెలిచినట్లుప్రకటన: సభనుండి మంత్రివర్గపక్ష సభ్యుల నిష్క్రమణ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 11: ఈ జిల్లా బోర్డు సభ్యులు యీరోజు సమావేశపై, బోర్డు అధ్యక్షుపదవికి నల్లపాటి వెంకటేశ్వర్లుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ ఎన్నిక నిమిత్తం ఉపాధ్యక్షులైన మర్రెడ్డి గురవారెడ్డిగారి అధ్యక్షతన ప్రత్యేకంగా యీ సమావేశం యేర్పాటైంది. 53 మంది సభ్యులలోనూ, ఉపాధ్యక్షునితో సహా 50 మంది సమావేశానికి హాజరైనారు.

సమావేశ స్థలంవద్ద పోలీసు బందోబస్తుతో ఎన్నిక రహస్యంగా జరిగింది. వరుసగా రెండు సమావేశాలకు హాజరుకాని కారణాన సభ్యత్వం రద్దైపోయిందని చెప్పి నోటీసిచ్చి, యిద్దరు సభ్యులను ఎన్నికలలో పాల్గొనవీయలేదు. ఇలాంటి నోటీసులు జారీయైన మరి యిద్దరు సభ్యులను-వారు కోర్టు ఉత్తర్వులు చూపెట్టినందున - ఎన్నికలలో పాల్గొనవన్నిచ్చారు. సమావేశంలో అధ్యక్షునివైఖరిపట్ల అధిక్షేపణ తెలుపుతూ, మంత్రివర్గపక్షానికి చెందిన 18 మంది సమావేశంనుంచి నిష్క్రమించారు. మిగతా 31 మంది, వెంకటేశ్వర్లుగారిని ఏకగ్రీవంగా బోర్డు అధ్యక్షుపదవికి ఎన్నుకొన్నారు.

వెంకటేశ్వర్లుగారిపేరును యస్. రామసుబ్బారావుగారు ప్రతిపాదించగా వై. లింగారెడ్డిగారు బలపరచారు.

క్రితం జనవరిలో నల్లూరి రాజయ్య చౌదరిగారు బోర్డు అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చడం చేత, యీ ఎన్నిక జరుగవలసివచ్చింది.

పట్టుపడినడజనుమంది కమ్యూనిస్టునాయకులు

మరికొన్ని వివరాలు

హైదరాబాదు, ఆగస్టు 11: స్పెషల్ సి. ఐ. డి. వారి ఆకస్మాత్తు దాడుల ధర్మమాఅని పట్టుపడిన డజనుమంది కమ్యూనిస్టు నాయకులను గురించి మరికొన్ని వివరాలు తెలిసినవి. ఆ 12 మంది జట్టులో 8 గురు ఆడవాళ్ళుకూడా వున్నారట. ప్రజాక్షేమ దృష్ట్యా, వారి పేర్లు బయట పెట్టడానికి, ప్రభుత్వం వారు నిరాకరించారు. ఈ జట్టులో పట్టుపడిన వెంకటరావు ఇదివరకు అనేకపార్లు పోలీసులకన్నులకప్పి తప్పించుకొని పారిపోతూ వచ్చాడట. ఈ సారికూడా అలాగే తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించాడట గాని పోలీసులు తరిమి పట్టుకోగలిగారు. గత మంగళవారంరాత్రి అతడు గోల్కొండకోట రోడ్డులో సైకిలులో పోతూవున్నాడట. ఆ సమయానికి పోలీసులు అతనివెంట పడ్డారట. పోలీసులు వెనకవస్తున్న సంగతి, అతి జాగ్రత్తలోవున్న వెంకట్రావు అలవోకగా కనిపెట్టి సైకిలును ఉన్నపాళంగా వదిలిపెట్టి తప్పించుకొని పారిపోవడానికి ఉంకించాడట. కాని, పోలీసులు వాని వెంటబడి తరిమి పట్టుకొన్నారట.

వీరి పట్టివేతతో, ఇక 'కావసివా' వారిలో ఆరేఆరుగురు మిగిలివున్నట్లు అధికారులు చెప్పారు. ఆయుధాలూ ఆయుధసామగ్రి సేకరణకున్న, గమ్యస్థానానికి వాటినిచేరవేయడాన్నిన్ ఈ నగరపరిసరాల్లో ఒక బోటకమ్యూనిస్టులు ఒక ప్రధాన కార్యస్థానం నడుపుతున్నట్లు ఈ దాడులమూలంగా తెలిసిపోయింది. గత ఆరు నెలల్లోనూ సుమారు 10 వేల బోటాలూ, పోలీసన్న రైఫిళ్లూ తుపాకులూ, మరి తుపాకులూ, ఇంకా ఇతర సామగ్రి పట్టుపడిపోయినట్లు కూడా వారు చెప్పారు. కొన్నాళ్ళ కిందట జరిగిన రాజాబహదూర్ గౌడు, మక్దూం మొహియుద్దీన్‌గార్ల అరెస్టులూ, ఇప్పుడీ డజనుమంది అరెస్టులూ వల్ల మాలి వంత ఆయుధాలూ ఆయుధ సరంజామా బాపతు పట్టివేసలతో తెలంగాణాలో విపాయుధ పోరాటం' క్రమేణా సమ్మదిగా పన్నగిల్లి తివంతి తానే సమసిపోతుందని అధికారులు అనుకొంటున్నారు. దీనితో తెలంగాణాకు ఆయుధాల చేరవేతకు దిగ్బంధమే ఏర్పడినట్టు వారు భావిస్తున్నారు.

అంబాలా వైమానిక కేంద్రం హైద్రాబాదుకు మార్పు

బీగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 11: అంబాలాలోని జాతీయ వైమానిక పరిషత్తు శాశ్వతంగా హైదరాబాదుకు మారుతుందని ఇవాళ తెలిసింది.

సిబ్బందీ, సరంజామా కదలిక-వచ్చే నెల అదిలోనే ఆరంభమై ఈయేడాది ఆఖరులోపల పూర్తి అయి పోతుంది. ఇప్పుడా కేంద్రంలో 500 మంది శిక్షణపొందుతున్నారు; 40 శిక్షణ విమానాలున్నాయి. బోలెడంత సామాను, సరంజామా ఉన్నాయి.

తత్కాలానికి ఈ పరిషత్తునుబీగంపేట విమానాశ్రయంలో ఒక భాగాన నెలకొల్పుతారు.

భూములు లేని బీద వారికి భూదానాలు

సంస్థానం ప్రభుత్వ నియమ నిబంధనలు

సికిందరాబాదు, ఆగస్టు 11: ఆ మధ్య రెడ్డెల్లపాటు తాను జరిపిన కాలినడకయాత్రలో ఆచార్యవినోబా భావేగారు కల్లూరిక తెలంగాణాలో తెచ్చిపెట్టిన సదీచప్పకులేని మూడ విప్లవానికి మొప్పుదలగానూ, భూములు లేని బీదవారికి తమంతట తానుగా పెద్ద భూస్వాములు భూముల దానాలు చేయడానికి ప్రోత్సాహంగానూ హైదరాబాదు ప్రభుత్వంవారు హైదరాబాదు లాండ్ రెవిన్యూచట్టం 172 సెక్షన్ మేరకు కొన్ని కొత్త నియమనిబంధనలు జారీ చేశారు.

ఈ నియమనిబంధనలు 1951 ఆగస్టు 9-వ తేదీనుంచి ఒక సంవత్సరంపాటు అమలులో ఉంటాయి. ఈ నిబంధనల ప్రకారం ఏ భూస్వామి అయినా తనకు కమక్కు భుక్తమైయున్న భూమిలో అంతిపైనగాని, కొంతిపైనగాని పశలకమక్కుబూ వదలుకోవచ్చు. ఈ విషయమై ఖరారుపరూ వ్రాసి తాను సంతకంపెట్టి, భూదానయజ్ఞ సంఘాలకు చెందిన ఎవరైనా ఒక సభ్యుని సంతకంకూడా పెట్టిస్తే చాలు. వేరే రిజిస్ట్రేషన్ వగైరా తంతు అవసరం లేదు. ఈ రీతిని కమక్కులు వదలుకొన్న భూములు తక్షణం ప్రభుత్వపరమైపోతాయి. భూదాన యజ్ఞ సంఘాలు వదలు భూములను ఎవరికిమ్మంటూతో వారి కిచ్చివేస్తారు. ప్రభుత్వంవారు. ఒకసారి కమక్కులు వదలుకొంటూ ఖరారునామా వ్రాసి యిచ్చినతిరువాత మరి దానిని ఉపసంహరించుకోవడానికి వల్లకాదు. ఈ దానంపొందిన ప్రతిగ్రహీతలు మొదటి మూడేళ్లపాటు భూమిశిస్తు చెల్లించనక్కరలేదు. కాని, వ్యవసాయానికి ప్రభుత్వం నీరు ఉపయోగిస్తేమటుకు నీటిశిస్తు చెల్లించడం తప్పదు. దానం వచ్చిన భూమిగల గ్రామంలో కోఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీ ఎప్పుడు ఏర్పడితే అప్పుడు సదరు ప్రతిగ్రహీత అందులో విధిగా సభ్యుడు కావాలి.

ఇచ్ఛాపురంలో మేజిస్ట్రేటుకోర్టు

తిరిగి స్థాపించమని ముఖ్యమంత్రికి ప్రజల విన్నపం

ఇచ్ఛాపురం, ఆగస్టు 8: మద్రాసు ముఖ్యమంత్రి పి. ఎస్. కుమారస్వామి రాజాగారు మొన్న నిక్కడకు వచ్చినప్పుడు పంచాయతీబోర్డు అధ్యక్షుడు సాబుద్దీన్ సాహెబ్‌గారు వారికి వినతిపత్రం సమర్పించారు. 80సంవత్సరాలుగా యిక్కడ వుంటున్న మేజిస్ట్రేటు కోర్టును ఎత్తివేసి పోంపేటలో కలిపివేయడంవల్ల ఈ తాలూకా ప్రజలు పడుతున్న కష్టాలను పలువురు ముఖ్యమంత్రిగారికి నివేదించారు. కుమారస్వామి రాజాగారు పట్టణ తాలూకా ప్రజల కోర్కెలను సావధానముగా విని, తగు సమాధానాలు యిచ్చారు. ముఖ్యమంత్రిగారి గౌరవార్థం సాబుద్దీన్ సాహెబ్‌గారు విందుచేశారు.

పోంపేట

ముఖ్య మంత్రి పి. ఎస్. కుమారస్వామి రాజాగారు ఈ 6 వ యిక్కడకు వచ్చిన సందర్భంలో పురమందిరంలో బహిరంగసభ జరిగింది. ప్రభుత్వం తలపెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి అయితే ఆహారకొరత తీరిపోతుందనీ వర్తకులు అక్రమ వ్యాపారానికి ఒడిగట్టుకపోతే అందరికీ కడుపునిండా తిండివుండి తీరుతుందనీ ముఖ్యమంత్రిగారు అన్నారు. న్యాయవాది సంఘం, కాంగ్రెసు సంఘాలు ముఖ్యమంత్రిగారికి రు. 1116/-లు సమర్పించారు. స్థానా వీరభద్రరావుగారి వందనాలతో సభముగిసింది.

సబ్బులు ఉత్పత్తిలో ధాన్యంపిండి వాడరాదు

హైదరాబాదు ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాదు, ఆగస్టు 11: సబ్బులు తయారుచేసేవారు ఆ ప్రక్రియలో గోధుమ, బియ్యం, మొక్కజొన్న, జొన్న, బార్లీ, రాగి మొదలైన కొన్ని ధాన్యాల పిండ్లు వసేమిరా వాడరాదంటూ, పిండ్లనిషేధం ఉత్తరువుపేరట సంస్థాన ప్రభుత్వంవారు నేడొకనిషేధాజ్ఞ జారీచేశారు. ఈ ఉత్తరువు సంస్థానమంతటా తక్షణం అమలులోకి వచ్చింది.

ఈ ఉత్తరువు ప్రకారం, ప్రభుత్వంవారి అధికారం పొందిన ఏ ఉద్యోగి అయినా, సంస్థానంలో సబ్బులు తయారుచేసే ఏ ఇంట్లో నైనా ప్రవేశించి, పోదాచేయవచ్చు.

శాతవాహనుల నాటి శిథిలాలు

బొంబాయి, ఆగస్టు 11: పురావస్తు పరిశోధన శాఖవారి కృషిఫలితంగా ధార్వార్ జిల్లా హరికేలూర్ తాలూకా పిరగాంచి, హోప్లీ, గుంటగట్ల లో మార్యులకాలం, శతివాహనుల కాలం నాటి కళావిన్యాసాలు దొరికినవి. పిరగాంచీ, హోప్లీల లో దొరికిన మృణ్మయపాత్రలశకలాలునలుపుఎరుపు రంగులో బాగా మెరుగుపెట్టినవిగా వున్నవి. పిరగాంచీలో విరిగిపోయిన రాతివిగ్రహము, ఒక స్త్రీ యొక్క పెద్దా కోటా విగ్రహము, పక్కలవంటి ఆకృతులాపూసలు, కొన్ని రాతిరబ్బర్లు దొరికినవి. ఈ రాతిరబ్బర్లను కుమ్మర్లు మన్నుగువారు ఉపయోగిస్తుండేవని తెలపచ్చును. శతవాహనులను, రెండు జతలరాగిరేకులను కన్నడ పరిశోధక మండలివారు పరిశీలించారు.

షెడ్యూల్డ్ తరగతుల వారి విద్యాభివృద్ధి

ఈ ఏడాది ఖర్చుకు 15 లక్షల రూపాయల గ్రాంటు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఇండో-జర్మన్ పారిశ్రామిక సహకారానికి తయారు చేయబడిన ప్రణాళికను ఆర్థిక స్థాయిసంఘం ఈరోజున ఆమోదించినది. ఈ సమావేశానికి ఆర్థిక శాఖామంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ అధ్యక్షత వహించారు. ఈ ప్రణాళిక ప్రకారం భారతీయ విద్యార్థులకు జర్మన్ విశ్వ విద్యాలయాలలోను, భారీ పరిశ్రమలలోను శిక్షణ కల్పించ బడుతుంది.

జర్మన్ విశ్వ విద్యాలయాలలోను, సాంకేతిక శిక్షణాలయాలలోను శిక్షణకై 50 మంది భారతీయ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడానికి జర్మనీ అంగీకరించినది. అంతేకాకుండాను భారతీయ ఇంజనీర్లకు, ఎగ్జిక్యూటివులకు జర్మనీలోని భారీ పరిశ్రమలలో శిక్షణ ఇవ్వబడుతుంది. దీనికి మారుగా భారతీయ విశ్వ విద్యాలయాలలో భారతీయ భాషలు, మతము, తత్త్వశాస్త్రము అధ్యయనం డానికి పదిమంది జర్మన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడానికి ఇండియా అంగీకరించినది. ఇందుకుగాను ఈ ఏడాది 2,12,000 రూపాయలు ఖర్చు చేయడానికి కూడా ఆర్థికస్థాయి సంఘం అంగీకరించినది.

షెడ్యూల్డ్ తరగతులు, షెడ్యూల్డ్ జాతులు, వెనుకపడిన తరగతులవారికి విద్యార్థి వేతనాలుఇచ్చే నిమిత్తం ఈ ఏడాది ఖర్చుకు గాను ఆర్థికస్థాయి సంఘం 15 లక్షలరూపాయల గ్రాంటు చేసినది.

ఆజ్మీర్‌లోని స్థానిక సంస్థల విద్యాలయాలను అభివృద్ధి పరచడానికికూడా ఈ సంఘం 6,32,000 రూపాయల గ్రాంటు చేసినది.

అఖిలభారత కార్మిక మహాసభ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఈ వేళ ప్రొద్దున యిక్కడ అఖిలభారత కార్మిక మహాసభ 11 వ సమావేశం ప్రారంభమైంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులూ పారిశ్రామిక, కార్మిక, ప్రతినిధులూ అంతా 42 మంది సమావేశానికి హాజరైనారు. భారతప్రభుత్వ కార్మికశాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్‌గారు సమావేశాన్ని ప్రారంభిస్తూ, 1946-1951 మధ్య పాటకపు జనయొక్క స్థితిగతులను ఫలానా ఫలానాపనులూ కానవాలూ చెయ్యాలని అయిదేళ్ళ క్రిందట తామొక కార్యక్రమాన్ని తయారుచేసిన విషయం సభికులకు జ్ఞాపకంతెచ్చి, ఆ కార్యక్రమాన్ని అమలుపన్న ప్రకారం చాలవరకు జయప్రదంగా అమలు జరపగలిగామని ఉద్ఘాటించారు. "అయితే ఆకార్యక్రమంలో ఇంకా అమలుజరగని భాగాలుకొన్ని వున్నాయంటే, అందుకు మా ప్రయత్నిలోపంకారణంకాదు. అనుకోని అవాంతరాలేఇందుకు అనివార్యకారణాలైనాయని గ్రహించవలసిందిగా కోరుతున్నాను." అటుపిమ్మట ఈ రోజుల్లో తాము ప్రవేశపెట్టిన శాసనాలను జగ్జీవన్‌రామ్‌గారు సమీక్షించారు.

జపాను శాంతి సంధిలో మార్పులు

న్యూయార్కు, ఆగస్టు 11: జపాను శాంతి సంధి ముసాయిదాలో అమెరికా చేయదలచుకొన్న మార్పులు ఎట్టివో తమకు తెలియవని ఇచ్చట వున్న భారతీయ మంత్రిత్వ వర్గాలవారు తెలియచెబుతున్నారు.

అమెరికా ఈ ముసాయిదాను తనకు అందజేసినప్పుడు భారతదేశం అందులో కొన్ని మార్పులు అవసరమని సూచించి వుంది.

అమెరికా స్టేటు శాఖవారు ఈ ఒప్పందం అందరి అంగీకారానికి వచ్చే విధంగా కొన్ని మార్పులు అందులో చేయదలచుకొన్నట్లు వార్తలు పొక్కుతున్నాయి.

ఇండియా తరఫున శాన్‌ఫ్రాన్సిస్కో సభకు వచ్చే ప్రతినిధివర్గాన్ని గూర్చి ఎట్టి ఆదేశాలు ఇచ్చటి భారతరాయబారి కార్యాలయానికి అందకపోయినా, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించగలదని అనుకుంటున్నారు.

అనధికార సభ్యులు: అధికార స్థానాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: పార్లమెంటు అనధికార సభ్యులు ప్రభుత్వ స్థానాలలోనికి ప్రవేశించరాదనే విషయము నేడు స్పష్టమయింది. లోకసభ సభ్యుడగు శ్రీ ప్రకాశ్వర ప్రసాద్‌గారు అధ్యక్షుని ప్రసంగముపై మాట్లాడుటకు గాను వెనుకనున్న తమస్థానమును వదలి ముందున్న ప్రభుత్వ స్థానములలోనికి వెళ్లారు. ఆయన బల్లమీద కాగితాలు పెట్టాడో లేదో "జరుగబోయే సంఘటనల ఛాయలుముందుగానే పడతివి" అని ఒక సభ్యుడు కేకపెట్టాడు. మంత్రి కాని సభ్యుడు ప్రభుత్వ స్థానములనుంచి మాట్లాడవచ్చునా? అని ఒకరు శ్రీయుత అధ్యక్షుని అడిగారు. తమస్థానానికి తిరిగి వెళ్లిన ప్రకాశ్ అధ్యక్షస్థానంలో వున్న శ్రీమతి దుర్గాబాయి శ్రీ ప్రకాశ్వర్‌ప్రసాద్‌ను అడ్జస్టు చేయండి.

వాణిజ్యపంటలు పండే భూములపై ఎక్కువశిస్తు: ప్రభుత్వ నిర్ణయం

ప్రాజక్టుల నిర్వహణకై ధనసేకరణకు మార్గం

మదరాసు, ఆగస్టు 11: వాణిజ్య పంటలు పండే భూములపై శిస్తుహెచ్చించడానికి ప్రభుత్వం నిశ్చయించినది. ఇందునిమిత్తం జిల్లా స్వయంపాలనాధికారులు నేడు నిర్ణయిస్తుంది. అభివృద్ధి ప్రాజెక్టులకయ్యే ఖర్చుకు కావలసిన ధనమును సరిపుచ్చేందుకు వాణిజ్య పంటలమీద ఎక్కువ భూమిశిస్తు విధించడానికి ప్రభుత్వం తలపెట్టింది. జిల్లాను త్వరలోనే ప్రభుత్వం అసెంబ్లీలో ప్రతిపాదించదలచివున్నది. ఈ హెచ్చింపు రేటు ఎకరానికి రూ॥ 5 నుండి 10 వరకు వుండుటందని అత్యధికపు శిస్తు మిరియాలవంటి పండే భూములమీద పడుతుందని తెలుస్తున్నది.

కోరంగి దీవి ప్రాజక్టు

మంత్రివర్గ ఆహారోత్పత్తి సంఘం మంజూరు

మదరాసు, ఆగస్టు 11: మదరాసు మంత్రివర్గ ఆహారోత్పత్తి ఉపసంఘం నేడు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజా అధ్యక్షతను సమావేశమై అధికారాహారోత్పత్తి, చెర్వుల మరమ్మతుల స్కీముక్రింద ఆంధ్ర ప్రాంతంలో సుమారు 22 లక్షలు ఖర్చు అందజేయబడిన స్కీముల సమీక్షను మంజూరు చేశారు.

పానిలో ముఖ్యమైంది కోరంగి దీవి ప్రాజక్టు ఒకటే. కోరంగిదీవి ఉత్తరం. పడమరవైపు కోరంగినది తూర్పు దక్షిణములలో గోదావరి పాయ గౌతమీ మధ్యవుంది. ప్రస్తుతం ఈ దీవికి కాల్వలక్రింద సాగు సౌకర్యాలు లేవు. నీటి పారుదల సౌకర్యాలు కలుగచేయాలని ప్రభుత్వంవారు రెండు దశాబ్దముల నుండి ఆలోచిస్తూవున్నారు. ఈ దీవిలో వుంటున్న జనం కోరంగి రేవుకు ప్రాధాన్యం తగ్గినప్పటినుండి చాల బీద అవస్థలో వున్నట్లు తెలియచున్నది. అదీగాక అక్కడ నివసించేవారు పదే పదే ప్రభుత్వానికి విన్నపములు పంపుకుంటున్నారు. 1944 జూన్ 5 లో ప్రభుత్వంవారు కోరంగి ప్రాజక్టు గూర్చి పరిశీలించుటకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. చీఫ్ ఇంజనీరు కోరంగిమీద అనకట్ట, యానాంవద్ద లాకు కట్టుటగూర్చి పరిశీలించి 1947 అక్టోబరులో ఒక స్కీమును తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించారు. ఇందుకు రు. 16.18 లక్షల ఖర్చు అందజేశారు. ఈ స్కీము వల్ల ఫ్రెంచిఇండియా యానాం ప్రాంతంలోని 3 వేల యకరాలతో కూడ చేర్చి సుమారు 16 వేల యకరాలకు ముంపుతగ్గి మొత్తం 13050 యకరాలు సాగు అవుతుంది. ఇందులో 1400 యకరాలు ఫ్రెంచిఇండియాలో వుంది. ఇదేగాక ఈప్రాజక్టు నిర్మాణం వల్ల దీవిలోని ప్రజలకు కావలసిన మంచినీరు సమృద్ధి అవుతుంది.

ప్రస్తుతపు ప్రతిపాదన మనుపరించి డిల్టాలోని బాంక్ కాల్వకు అవసరమగు మరమ్మతులుచేసి పైపన్ నిర్మించుటద్వారా తాళ్లరేవు సమీపంలో బాంక్ కెనాల్ చివరినుండి కొత్తగ కాల్వత్రివ్వి దానిని ఆయకట్టువరకు తీసుకొని వెడతారు. కోరంగిదీవి ఉత్తరం పైపన్‌కట్టి దీవిలో మురుగుపోవుటకు ఏర్పాట్లు చేయుటయేగాక తాళ్లరేవు వద్ద విశాంతి భవనం ఫ్రెంచి సరిహద్దులలో కరకట్టలు కట్టుతారు.

ఈప్రాజక్టు మొదటిదశ పూర్తిఅయినప్పుడు 6600 యకరాలకు చివరికి 10,250 యకరాలకు లాభిస్తుందని అంచనా వేయబడింది. ఇందువలన 3,800 టన్నుల ఆహార ధాన్యములు ఎక్కువ అవతాయనియు ప్రత్యేక పరోక్షఖర్చులుకూడ చేర్చి నిర్మాణమునకు 16.98 లక్షలు అవుతుందని అంచనా వేయబడింది.

ఇదేగాక మంత్రివర్గ ఉపసంఘం రు 86 వేలలో పిఠాపురాజా కాల్వ మొగలో పల్లపు కాల్వమీద రెగ్యులేటరు నిర్మాణమునుమంజూరుచేశారు.

నెల్లూరుజిల్లా, ఉదయగిరి తాలూకాలో ఊటుకూరు చెర్వు మరమ్మతుకు రు 48526 లు, కొవ్వూరుతాలూకా గురవాయిగూడెం గ్రామంలోని కొంగల చెర్వు మరమ్మతులకు రు 44202 లు, శ్రీకాకుళం జిల్లా పెక్కలితాలూకా తిలగాం బోని కృష్ణరాజసాగర మరమ్మతులకు రు 52 వేలు మంజూరుచేశారు.

తాలూకాలో ఉత్తర రాళ్లగడ్డలేక ఉమ్మిగడ్డ వద్దనై ఆనకట్ట నిర్మాణమును మంజూరుచేశారు. దీనిక్రింద రు. లక్షా పదివేలు ఖర్చు అంచనా వేయబడింది.

ఇదేగాక నెల్లూరుజిల్లాలో నేరెళ్ల వాగుమీద కొత్తగ చెర్వును నిర్మించుటకు అనుమతించి ఇందునిమిత్తం రు. 1 లక్ష 80 వేలు మంజూరుచేశారు.

యస్. యస్. యల్. సి. పరీక్ష వివరాలు

మదరాసు, ఆగస్టు 11: 1945 నుండి రాష్ట్రములోని స్కూళ్లు యస్. యస్. యల్. సి. చదివిన విద్యార్థులు ఆపిటికాయేడు నిశ్చరంగా హెచ్చారు. 1945 లో 491 స్కూళ్లనుండి 30,844 మంది విద్యార్థులు పరీక్ష ఇచ్చారు. 1951 మార్చిలో 860 స్కూళ్లనుండి 68,418 మంది విద్యార్థులు పరీక్షకు కూర్చున్నారు. 1948 నుండి మార్చిలోనేగాక అక్టోబరులోగూడా పరీక్షలు జరుగుతూ వచ్చినవి. అక్టోబరు పరీక్షకు ప్రైవేటు విద్యార్థులుమాత్రం కూర్చుంటున్నారు. అసలు మార్చి పరీక్షకు స్కూళ్లలో చదివినవారేగాక ప్రైవేటువారుకూడా హాజరయ్యే అవకాశం వుంది. వీరిసంఖ్య కూడా పెరుగుతూ వచ్చింది. 1945 లో 3897 గురు హాజరుకాగా 1951 మార్చిలో 11,049 గురు హాజరైనారు.

పాలస్తీనామధ్యవర్తిత్వ సంఘ సమావేశం

సెప్టెంబరు 10 న పారిస్‌లో చర్చలకు ఆహ్వానాలు

పారిస్, ఆగస్టు 11 పాలస్తీనా వివాదం పరిష్కరించడానికి తిరిగి ప్రయత్నాలు ప్రారంభించే నిమిత్తం సమితి పాలస్తీనా మధ్యవర్తిత్వసంఘం పారిస్‌లో సెప్టెంబరు 10 వ తేదీని తివతో సంభాషణలు జరపడానికై ప్రతినిధులను పంపవలసినదని ఇజ్రేలును, అరబ్ రాజ్యాలను ఆహ్వానించినది. నేడిక్కడ జరిగిన ప్రకటనలో ఈజిప్టు, జోర్డాన్, లెబనాన్, సిరియా, ఇజ్రేల్ దేశాలకు ఆహ్వానాలు పంపబడినట్లు కూడా ఉన్నది. క్రిందటి ఏడాది డిసెంబరు నెలలో సమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానలకు అనుగుణంగా ఈ ఆహ్వానాలు పంపడమైనది.

సెప్టెంబరు 10 వ తేదీని ప్రారంభ సమయ్యే జనరల్ అసెంబ్లీ మధ్యవర్తి సమావేశానికి ఈ రాయబారాల ఖరీదులు నివేదించడం సాధ్యమని ఆశిస్తున్నట్లు కూడా మధ్యవర్తిత్వ సంఘం నేడు ప్రకటించినది.

ఇజ్రేల్ అంగీకారం

టెల్‌అవీవ్, ఆగస్టు 11 సమితి పాలస్తీనా మధ్యవర్తిత్వ సంఘం ఆహ్వానాన్ని ఇజ్రేల్ అంగీకరించి పంపుచేసిన ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు ఈ రోజున చెబుతున్నారు. మధ్యవర్తిత్వ సంఘముతో ఉభయ పక్షాలవారు విడివిడిగా సంభాషణలు జరపవలసి ఉంటుందనీ, త్రైపాక్షిక సంభాషణలు జరుగవనీ ఆ సంఘంవారి ఆహ్వానంలో స్పష్టపరచడమైనదట. ఇజ్రేల్ విదేశాంగ కార్యాలయానికి ఆ ఆహ్వానం ఈ రోజున చేరినది. దానిపై మంత్రివర్గం చర్చించిన తరువాత ఇజ్రేల్ సమాధానం ముసాయిదా తయారు చేయడం జరుగుతుంది.

ఒరిస్సా విద్యార్థులు మళ్ళీ సమ్మెచేసే సూచన

కటక్, ఆగస్టు 9: ఈ ఏడాది చదువులు పొడైనాసరే, తిరిగి సమ్మె ఆరంభించాలా-అనే విషయాన్ని గూర్చి విద్యార్థి సంఘసర్వసభ్య సమావేశంలో అంతిమ నిర్ణయం జరుగగలదని ఒరిస్సా విద్యార్థిసంఘ కార్యాచరణ సంఘాధ్యక్షుడు గోవిందదాసుగారు ఇక్కడి ఒక బహిరంగసభలో తమ అధ్యక్షోపన్యాస సందర్భాన అన్నారు